గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV


హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 256, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, శనివారం - 26 - అక్టోబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## 7 వికెట్లతో రికార్డ్... కివీస్ బౌలర్ శాంట్నర్ దెబ్బకు కుప్పకూలిన టీమిండియా



- తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే చేతులెత్తేసిన టీమిండియా
- 103 పరుగుల వెనుకతజంజలో భారత్
- విఫలమైన కోహ్లీ, రోహిత్, సర్ఫరాజ్, రిషబ్
- 53 పరుగులు ఇచ్చి ఏడు వికెట్లు

## దీపావళి వేళ వ్యాపారులకు మోదీ సర్కార్ భారీ కానుక.. ఇకపై రెట్టింపు ప్రయోజనం!




న్యూఢిల్లీ : దీపావళికి ముందు, తమ వ్యాపారాన్ని విస్తరించాలని మరియు విస్తరించాలని యోచిస్తున్న పారిశ్రామికవేత్తలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం పెద్ద బహుమతిని అందించింది. ఇప్పుడు వారు ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద గతంలో కంటే రెట్టింపు రుణాన్ని పొందగలుగుతారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద మిగతా 2లో..

## నడక మార్గంలో వచ్చే భక్తులకు టీటీడీ కీలక సూచనలు - తప్పనిసరి..!!




అమరావతి : టీటీడీ అధికారులు కీలక ప్రకటన చేసారు. తిరుమలకు నడక మార్గంలో వచ్చే భక్తులకు సూచనలు చేసారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారు మెట్ల మార్గాన్ని ఎంచుకోవద్దని సూచించింది. ఒక వేళ రావాల్సి వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటుగా అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి వివరించింది.

# కరెంటు చార్జీల పెంపును అడ్డుకుంటాం..: కేటీఆర్

- విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు
- ప్రజలపై కరెంటు భారం మోపడం సరికాదు
- సిరిసిల్ల నేతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి
- అన్నిరకాల పరిశ్రమలకు ఇచ్చే విద్యుత్‌ను ఒకే గాటున కట్టడం కరికాదు
- విద్యుత్ సంస్థల కోసం చేసే ఖర్చు భారం కాదు.. ప్రభుత్వ బాధ్యత.. కాంగ్రెస్ సర్కార్‌కు కేటీఆర్ సూచన

హైదరాబాద్ : తెలంగాణ ఏర్పడిన నాడు మనం తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పారిశ్రామికవేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిర పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి ఉండేదని.. మరోవైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కూడా పవర్ లూమ్ పరిశ్రమ కరెంట్‌తోనే ముడిపడి ఉందన్నారు. ఇక్కడ కూడా కరెంట్ లేక ఎంతో మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు.






## ఆదిత్య థాకరేపై పోటీకి సిద్ధమైన మిలింద్ దేవరా..!



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం క్రమంగా వేగం పుంజుకుంటోంది. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్‌ను నుంచి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరిన మిలింద్ దేవరా శివసేన (యుబిటి) నాయకుడు ఆదిత్య థాకరేపై పోటీ చేయవచ్చని వార్తలు వస్తున్నాయి. ముంబైలోని వర్లీ స్థానం నుంచి బరిలో దిగే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆదిత్య థాకరే వర్లీ నుంచి 2019లో గెలిచారు. వర్లీ నుంచి మళ్లీ బరిలోకి దిగిన ఆదిత్య థాకరేపై అభ్యర్థిని ఖరారు చేసేందుకు శివసేన ప్రస్తుతం చర్చలు జరుపుతోందని వార్తలు వస్తున్నాయి. జనవరిలో శివసేనలో చేరిన దేవరా రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. ఆయనకు 2024 లోక్‌సభ ఎన్నికల్లో వర్లీ బాధ్యతలు అప్పగించారు. షిండే నేతృత్వంలోని పార్టీ దేవరా వర్లీలో పట్టు సాధించగలదని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మధ్యతరగతి మరాఠీలు, మత్స్యకారులు ఎక్కువగా ఉంటారు. ఇటు రాజ్ థాకరే నేతృత్వంలోని మహారాష్ట్ర నవనిర్మాణ సేన వర్లీ నుంచి సందీప్ దేశ్‌పాండేని పోటీకి దింపింది. మిగతా 2లో..

## కిలోమీటర్‌కు రెండు వేల కోట్లా.. మూసీపై క్లారిటీ ఉందా?



- ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నాలో బండి సంజయ్ పాల్గొన్నారు
- ఆరు గ్యారెంటీల హామీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ ఈ డ్రామాలు
- కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అండగా ఉండి బరా బర్ కొట్లాడుతాం

## వారి ఖాతాల్లో నిధులు జమ చేసిన ఏపీ ప్రభుత్వం..!!



- నిధులు విడుదల చేసింది. కొద్ది రోజులుగా పరిహారం అందని వారు ఆందోళన
- విజయవాడ వరద బాధితుల్లో పరిహారం అందని వారికి ప్రభుత్వం నేడు నిధులు జమ

# కూటమి డెసిషన్ : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఎప్పుడు....?




అమరావతి : ఆంధ్ర రాష్ట్రంలో రాజకీయాలు ఎలా ఉన్నాయో మిగిలిన విషయాలు కూడా అలాగే ఉన్నాయి. ఒక పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినపుడు ఒక విధానంగా ఉంటోంది. మరో పార్టీ వస్తే ఇంకో విధానం అమలు చేస్తున్నారు. విభజన ఏపీకి అలా ఒక ఆవిర్భావ దినోత్సవం అన్నది లేకుండా పోతోంది. / దేశంలో ఏ రాష్ట్రానికి లేని ఇబ్బంది ఇది. విభజన తరువాత ఉమ్మడి ఏపీ నుంచి విడిపోయి పదమూడు జిల్లాలుగా మిగతా 2లో..



## నీది గాని ఆస్తి కోసం ఎవరితో చేతులు కలిపావు తల్లీ నువ్వు? : షర్మిలపై రాచమల్లు ఫైర్



- జగన్-షర్మిల ఆస్తి వివాదంపై రాచమల్లు స్పందన
- షర్మిల... చంద్రబాబు, రేవంత్, సునీతలతో చేయి కలిపిందని ఆరోపణ
- జగన్ ను మళ్లీ జైలుకు పంపాలనుకుంటున్నారా? అంటూ ఆగ్రహం

## చంద్రబాబు వ్యాఖ్యలపై దేశవ్యాప్త చర్చ జరగాలి..: రేవంత్ షాకింగ్



హైదరాబాద్ : దేశ జనాభా ఇబ్బడి ముబ్బడిగా పెరగాల్సిన అవసరం ఉందని, దీనికోసం ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనాలంటూ ముఖ్య మంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. దీనిపై మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు సానుకూలంగా, మరికొందరు ప్రతి కూలంగా తమ అభిప్రాయాలను తెలియజేస్తోన్నారు. ఎక్కువ మంది పిల్లలను కనేలా కొత్త చట్టాన్ని తీసుకుని రావాలని యోచిస్తోన్నట్లు చంద్రబాబు ఇటీవలే వెల్లడించిన విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే కనీసం ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారే అర్హులు అయ్యేలా చట్టాన్ని తీసుకుని రావాలని భావిస్తోన్నట్లు తెలిపారు. గతంలో జనాభా నియంత్రణ చర్యలను తాను సమర్థించానని, ఇప్పుడు దేశ సగటు వయస్సు పెరగాలంటే దానికి అనుగుణంగా జనాభా పెరుగుదల అవసరమని పేర్కొన్నారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది మిగతా 2లో..

# పక్కాప్లాన్ చేస్తున్న చంద్రబాబు రికార్డు బద్దలు కొట్టాలని ప్లాన్

- శక్తికి మించి పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు ఆదేశాలు జారీ
- సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా ఇస్తాం
- గతంలో కంటే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు రాష్ట్రవ్యాప్తంగా నమోదు చేస్తున్నారు
- కష్టపడి పనిచేసే నాయకులకు నామినేటెడ్ పదవులు ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు హామీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద ప్లాన్ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు శక్తికి మించి పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారని తెలిసింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలను మనం కాపాడుకోవాలని, మిగతా 2లో..

## 'ఇంజనీరింగ్ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్లకు నాలుగో విడత కౌన్సెలింగ్ జరపాలి' హైకోర్టులో పిటిషన్




అమరావతి, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు ముగి సిన సంగతి తెలిసిందే. అయితే ఇంజినీరింగ్‌తోపాటు ఇతర ప్రొఫెషనల్ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి నాలుగో విడత కౌన్సెలింగ్ నిర్వహించేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ విజయవాడకు చెందిన విద్యార్థి తల్లి పలగర అనసూర్య.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో సుమారు 25 వేల సీట్లు ఖాళీగా ఉన్నాయని, ప్రవేశాలకు అర్హులున్నప్పుడు సీట్లను వృథా చేయవద్దని సుప్రీంకోర్టు చెప్పిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కౌన్సెలింగ్ సమయంలో ఏపీలోని వివిధ ప్రాంతాల్లో వరదలు మిగతా 2లో..

# 7 వికెట్లతో రికార్డ్... కివీస్ బౌలర్ శాంట్నర్ దెబ్బకు కుప్పకూలిన టీమిండియా

న్యూఢిల్లీ : పుణే టెస్ట్‌లో టీమిండియా కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే చేతులెత్తేసింది. న్యూజిలాండ్ బౌలర్ మిచెల్ శాంట్నర్ 53 పరుగులు ఇచ్చి ఏకంగా ఏడు వికెట్లు పడగొట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో కివీస్ 259 పరుగులు చేసింది. దీంతో భారత్ 103 పరుగులు వెనుకబడింది.భారత బ్యాటర్లలో రవీంద్ర జడెజా (30), శుభ్‌మన్ గిల్ (30), యశస్వి జైశ్వాల్ (30) పరుగులు చేశారు. రోహిత్, విరాట్ కోహ్లీ, సర్ఫరాజ్, రిషబ్ పంత్ పరుగులు చేయడంలో విఫలమయ్యారు. ఇప్పటి వరకు భారత్‌తో జరిగిన 5 డే టెస్ట్ మ్యాచ్‌లలో 7 వికెట్లు తీసిన కివీస్ బౌలర్ల జాబితాలో మిచెల్ శాంట్నర్ నిలిచాడు. శాంట్నర్ ఈ ఇన్నింగ్స్ లో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్, రవీంద్ర జడెజా, రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బూమ్రా వికెట్లను తీశాడు.

టెస్టుల్లో భారత్‌పై న్యూజిలాండ్ బౌలర్ల అత్యుత్తమ గణాంకాలు

2021లో వాంఖేడేలో అజాజ్ పటేల్ ఏకంగా 10 వికెట్లు తీసి 119 పరుగులు ఇచ్చాడు. 1976లో రిచర్డ్ హాడ్లీ వెల్లింగ్టన్‌లో 7 వికెట్లు తీసి 23 పరుగులు ఇచ్చాడు. ఇప్పుడు పుణేలో మిచెల్ శాంట్నర్ 7 వికెట్లు తీసి 53 పరుగులు ఇచ్చాడు. 2012లో టిమ్ సోథి బెంగళూరులో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్లు తీసి 64 పరుగులు ఇచ్చాడు. 1998లో సిమన్ డోల్ వెల్లింగ్టన్‌లో 7 వికెట్లు తీసి 65 పరుగులు ఇచ్చాడు.

## దీపావళి వేళ వ్యాపారులకు మోదీ సర్కార్ భారీ కానుక..

# ఇకపై రెట్టింపు ప్రయోజనం!

మొదటి పేజీ తరువాయి

ముద్ర లోన్ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచారు. ఈ నిర్ణయానికి సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను జూలై 23, 2024న సమర్పిస్తూ, ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద ఇచ్చే రూ.10 లక్షల రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు . ఇప్పుడు ఈ ప్రకటన అమలులోకి వచ్చింది. ఈ పరిమితిని పెంచడం వల్ల ముద్రా పథకం లక్ష్యాన్ని చేరుకోవడంలో దోహదపడుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. నిధులు అవసరమయ్యే కొత్త పారిశ్రామికవేత్తలకు ఇప్పుడు వారి వ్యాపార వృద్ధి, విస్తరణకు నిధులు అందించవచ్చు. ప్రస్తుతం ప్రధాన మంత్రి ముద్రా యోజనలో శిశు, కిషోర్, తరుణ్ అనే మూడు కేటగిరీల కింద రుణాలు అందజేస్తున్నారు. ఇప్పుడు తరుణ్ ప్లస్ పేరుతో కొత్త కేటగిరీని ప్రారంభించారు. ముద్రా యోజన కింద రూ.50,000 వరకు రుణం ఇవ్వాలనే నిబంధన ఉంది. కిషోర్ పథకం కింద, వ్యాపారం చేసే వారు రూ. 50,000 నుండి రూ. 5 లక్షల వరకు ముద్ర రుణం తీసుకోవచ్చు. తరుణ్ పథకం కింద రూ.5 లక్షల నుంచి ద తీజన కింరూ.10 లక్షల వరకు రుణం ఇవ్వాలనే నిబంధన ఉంది. తరుణ్ యోసుకున్న రుణాన్ని విజయవంతంగా తిరిగి ఇచ్చిన వ్యాపారవేత్తలు ఇప్పుడు తమ వ్యాపార వృద్ధి, విస్తరణ కోసం తరుణ్ ప్లస్ కేటగిరీ కింద రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు రుణాలు పొందగలుగుతారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద, మైక్రో యూనిట్ల కోసం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ కింద రూ. 20 లక్షల వరకు రుణాలపై హామీ కవరేజీ ఇవ్వడం జరుగుతుంది.

# నడక మార్గంలో వచ్చే భక్తులకు టీటీడీ కీలక సూచనలు - తప్పనిసరి..!!

మొదటి పేజీ తరువాయి

కాలి నడక మార్గంలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు తప్పని సరిగా టీటీడీ సూచనలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

టీటీడీ సూచనలు :- తిరుమలకు నడక మార్గంలో వచ్చే భక్తులు కొందరు అస్వస్థులు కావటంతో టీటీడీ ఈ వ్యవహారం పైన ఫోకస్ చేసింది. నడక మార్గంలో వచ్చే భక్తులకు ఆరోగ్య పరమైన సూచనలు చేసింది. అదే సమయంలో వైద్య సదుపాయాల గురించి కీలక ప్రకటన చేసింది. 60 ఏళ్ల వయసు దాటిన వారి తో పాటుగా మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు నడక మార్గంలో రావటం మంచిది కాదని టీటీడీ సూచించింది.

వైద్య సాయం :- ఊబకాయం సమస్య ఎదుర్కొంటున్న భక్తులు, గుండె సంబంధిత సమస్యలు ఉన్న వారు తిరుమలకు నడక దారిన రావటం శ్రేయస్కరం కాదని పేర్కొంది. తిరుమల కొండ సముద్ర మార్గానికి చాలా ఎత్తులో ఉన్న కారణంగా ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుందని వివరించింది. కాలి నడకన రావటం చాలా ఒత్తిడితో కూడుకున్న విషయం కావటంతో గుండె సంబంధిత సమస్యలు, ఉబ్బసం వ్యాధిని తీవ్ర తరం చేసే అవకాశం ఉంటుందని అలర్ట్ చేసింది. దీనిని పరిగణలోకి తీసుకొని భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

జాగ్రత్తలు :- దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు తమ మందులను వెంట తప్పనిసరిగా తెచ్చుకోవాలని సూచన చేసింది. కాలినడకన వచ్చే భక్తులు ఏదైనా సమస్య ఉంటే అలిపిరి కాలిబాట మార్గంలోని 1500 మెట్టు, గాలి గోపురం, భాష్య కార్ల సన్నిధి వద్ద వైద్యం సాయం పొందవచ్చని వెల్లడించింది. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి గ్రస్తులకు అత్యవసర పరిస్థితుల్లో తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో సౌకర్యం కల్పిస్తున్నామని టీటీడీ పేర్కొంది. దీంతో, కాలి నడక మార్గంలో వచ్చే భక్తులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని టీటీడీ సూచించింది.

# నీది గాని ఆస్తి కోసం ఎవరితో చేతులు కలిపావు తల్లీ నువ్వు? : షర్మిలపై రాచమల్లు ఫైర్

జగన్-షర్మిల ఆస్తుల వివాదంపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన షర్మిలపై విమర్శనాస్త్రాలు సంధించారు. నీది గాని ఆస్తి కోసం, అన్న ప్రేమతో ఇచ్చిన ఆస్తి కోసం ఎవరితో చేతులు కలిపావు తల్లీ నువ్వు? ఎవరిని జైలుకు పంపాలనుకుంటున్నావు తల్లీ నువ్వు? అంటూ ప్రశ్నించారు. "చంద్రబాబునాయుడితో చేతులు కలుపుతావా? రేవంత్ రెడ్డితో చేతులు కలుపుతావా? సునీతమ్మతో చేతులు కలుపుతావా? నువ్వు, సునీతమ్మ, చంద్రబాబు, రేవంత్ రెడ్డి... మీ నలుగురూ కలిసి కుట్ర పన్ని జగన్ ను చిక్కుల్లోకి నెట్టాలనుకున్నారు. మరో 16 నెలలో, మరో రెండు సంవత్సరాలో ఆయనను జైలుకు పంపాలని ప్రయత్నం చేస్తావా? చంద్రబాబు ప్రయత్నం చేస్తే ఓ అర్థముంది, రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తే ఓ అర్థముంది... నువ్వు తోడబుట్టిన దానివి, రక్తం పంచుకు పుట్టిన దానివి... నీలోనూ రాజశేఖర్ రెడ్డి రక్తమే ఉంది... ఎందుకింత నీచానికి ఒడిగడుతున్నావు నువ్వు? స్పష్టంగా చెబుతున్నా... తల జగన్ మోహన్ రెడ్డిది, కత్తి షర్మిల, చెయ్యి చంద్రబాబుది... చంద్రబాబు చేతిలో ఉన్న కత్తి షర్మిల... నరికితే కిందపడాల్సిన తల జగన్ ది. ఎంత దారుణానికి తెగించావు తల్లీ నువ్వు?" అంటూ రాచమల్లు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# కిలోమీటర్‌కు రెండు వేల కోట్లా.. మూసీపై క్లారిటీ ఉందా?



హైదరాబాద్: మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్ పార్టీనే కారణమన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. మూసీపై సీఎం రేవంత్‌కే క్లారిటీ లేదని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీల హామీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ ఈ డ్రామాలు అంటూ ఆరోపించారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నాలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'మొన్నటి వరకు హైడ్రా జరిగింది. ఆ బాధితుల్లో జేసీబీ, బుల్డోజర్లు అనే భయం కనిపించాయి. ఇప్పుడు మూసీ బాధితులను చూస్తుంటే వారిలో బీజేపీ ఉందనే భరోసా కనిపిస్తోంది. కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అండగా ఉండి బరా బర్ కొట్లాడుతాం. మూసీ ఒకప్పుడు మంచినీళు అందించింది.. ఇప్పుడు విషం కక్కుతోంది. నేను పాదయాత్ర చేసినప్పుడు కళ్లారా చూశా. మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్. పరిశ్రమలకు అడ్డగోలుగా పెట్టుకోవాలని చెప్పి అనుమతి ఇచ్చింది వారు కాదా?. మొన్న రేవంత్ లండన్ పోయి ఒక నది చూశాడు.. అది చూసే లక్షన్నర కోట్లు అన్నాడు. నిన్న సియోల్‌కు నేతలను పంపాడు.. వాళ్ళు ఎంత చెప్తారో మరి. రేవంత్.. ముందు మంత్రులను మూసీ పరివాహక ప్రాంతాల్లో తిరగమని చెప్పు. అలా వెళ్తే ప్రజలు వాళ్లను గంప కింద కమ్ముతారనే భయం ఉంది. రేవంత్ మూసీ సుందరీకరణ అని ఒకసారి అంటాడు.. పునరుజ్జీవనం అని మరోసారి అంటాడు.. ఏంటో ఆయనకే క్లారిటీ లేదు. లక్షన్నర కోట్ల ఖర్చు అన్నాడు.. మళ్ళీ నేను అనలేదు అంటున్నాడు. మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదు.. ఇదంతా కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా అల్లుడి కోసమే. బీఆర్ఎస్ నేతలకు దీనిపై మాట్లాడే హక్కు లేదు. ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ ఈ డ్రామాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ఒక డ్రామా కంపెనీ. ఆ పార్టీలో ఎవరికీ వారు సీఎంలు. సబర్మతి ఖర్చు రూ.7వేల కోట్లు. నమామి గంగ ఖర్చు రూ.40వేల కోట్లు అయితే మూసీకి లక్షన్నర కోట్లా?. ఒక్క కిలోమీటర్‌కు 2వేల కోట్లా?. ఇంతకంటే ఖరీదైన ప్రాజెక్టు.. స్కామ్ ప్రపంచంలో లేదు. దోషులు ప్రజలు కాదు.. అక్రమంగా కూల్చుతున్న ప్రభుత్వమే దోషి. మాకు కేసులు, లాఠీలు కొత్త కాదు. ఎన్ని జైళ్లు కట్టుకుంటావో కట్టుకో రేవంత్.. మేము కొట్లాడేందుకు సిద్ధం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రోడ్లపై తిరగకుండా చేస్తాం. సోనియా అల్లుడికి పైసలు కావాలంటే కాంగ్రెస్ నేతలు దోచుకున్న వాటిలో నుంచి ఇవ్వండి.. పేదల వద్ద నుంచి లాక్కుంటామంటే ఊరుకోం' అంటూ హెచ్చరించారు.

# వారి ఖాతాల్లో నిధులు జమ చేసిన ఏపీ ప్రభుత్వం..!!

మొదటి పేజీ తరువాయి



అమరావతి : విజయవాడ వరద బాధితులకు పరిహారం విడుదల చేసింది. బుడమేరు ముంపుతో విజయవాడ లో పలు ప్రాంతాలు నీట మునిగాయి. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించేందుకు ప్యాకేజీ ప్రకటించింది. నిధులు విడుదల చేసింది. కొద్ది రోజులుగా పరిహారం అందని వారు ఆందోళన చేస్తున్నారు. దీంతో, పరిహారం అందని వారిని గుర్తించి వారికి ఈ రోజు వారి ఖాతాల్లో పరిహార సొమ్ము జమ చేసింది.

నిధులు జమ

విజయవాడ వరద బాధితుల్లో పరిహారం అందని వారికి ప్రభుత్వం నేడు నిధులు జమ చేసింది. మరో 1501 మందికి రూ.2.5 కోట్ల పరిహారం విడుదలైంది. 1501 మంది బాధితులకు వారి అకౌంట్లకు ఈరోజు నగదును సర్కార్ బదిలీ చేసింది. ఇందులో బ్యాంక్ అకౌంట్ ఇనాక్టివ్‌గా ఉన్న కారణంతో 143 మందికి లబ్ధిదారుల అకౌంట్లలో పరిహారం జమ అవ్వలేదని అధికారులు గుర్తించారు. వీరికి సంబంధించి మరోసారి బ్యాంకు వివరాలు తీసుకుని పరిహారం అందించాలని నిర్ణయించారు. బ్యాంకు ఖాతాలు లేవని గుర్తించిన 256 మంది వివరాలను సచివాలయాలు, ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా ప్రభుత్వం వెల్లడించనున్నారు.

ప్రభుత్వ పరిహారం


బ్యాంక్ అకౌంట్ వివరాలు అందించి ఈ 256 మంది తమకు వచ్చే పరిహారం పొందవచ్చని అధికారులు తెలిపారు. వరద ఉధృతితో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. వారికి వరద సహాయాన్ని సర్కార్ ప్రకటించింది. ఈ మేరకు సెప్టెంబర్‌లో విజయవాడలోని 179 సచివాలయాల పరిధిలోని ప్రజలకు వరద సహాయాన్ని వారి ఖాతాల్లో వేశారు. ఇళ్లు, దుకాణాలు, తోపుడు బళ్లు, వ్యాపారాలు, చిన్న తరహ పరిశ్రమలు, వాహనాలు, పంటలు, పశువులకు ఆర్థిక సాయం అందించింది. వరదలు వచ్చిన 15 రోజుల్లోనే బాధితులకు వారి ఖాతాల్లో ప్రభుత్వం వరద సహాయాన్ని జమ చేసింది.

ఖాతాలకు బదిలీ

పరిహారంగా మొత్తం రూ.618 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. విడతల వారీగా ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బును జమచేస్తోంది. ముందుగా రూ.602 కోట్లను జమ చేసిన సర్కార్.. ఆ తరువాత రూ.9 కోట్లు.. ఆపై రూ. 16 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసింది. మొత్తం 4,19,528 మందికి ప్రభుత్వం పరిహారం అందజేసింది. అలాగే తాజాగా 2954 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 1646 మందిని అర్హులుగా గుర్తించారు. వారిలో ప్రస్తుతం 1501 మంది బాధితులకు రూ.2.5 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందజేసింది. ఇంకా అందాల్సిన వారికి మరో వారం రోజుల్లో పూర్తి స్థాయిలో పరిహారం అందేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# కూటమి డెసిషన్ : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఎపుడు...?

మొదటి పేజీ తరువాయి



ఆంధ్ర రాష్ట్రం 2014లో ఏర్పాటు అయింది. ఇక అపాయింట్ డే అని జూన్ 2 నుంచి అధికారికంగా అలా విడగొట్టారు. దాంతో తెలంగాణా ఆవిర్భావ వేడుకలను జూన్ 2వ తేదీని అధికారికంగా చేసుకుంటున్నారు. వారు అలా చేసుకోవడం కూడా సబబు అని అంటున్నారు. ఎందుచేతనంటే తెలంగాణా రావాలని పెద్ద ఎత్తున దశాబ్దాల తరబడి ఉద్యమాలు చేశారు. చివరికి దానిని సాధించుకున్నారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణా అన్నది కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. కాబట్టి అపాయింట్ డే అన్నది వారికే వర్తిస్తుంది. అలా జూన్ 2 వారికే చెందుతుంది. మరి విభజన తరువాత కూడా పూర్వ నామధేయంతో ఏపీ ఉంది. సో అలా కనుక చూస్తే ఏపీ పాత రాష్ట్రం కిందనే లెక్క. మరి ఏపీకి ఏ డేట్ ఆవిర్భావ దినోత్సవంగా ఉండాలి అన్నది 2014లోనే సందేహం వచ్చింది. కానీ చంద్రబాబు ప్రభుత్వం జూన్ 2 నుంచి 9 వ తేదీ వరకూ వారం రోజుల పాటు నవ నిర్మాణ దినోత్సవ వేడుకలు అయిదేళ్ల పాటు నిర్వహించేవారు. అంతే తప్ప ఏపీ ఆవిర్భావ దినోత్సవం అన్నది ఆనాడు జరపలేదు. పైగా జూన్ 2 అన్నది ఏపీకి ఒక చేదు అనుభవంగా అయిదు కోట్ల మంది ఆంధ్రులు భావిస్తూంటారు. వారు విభజన కోరుకోలేదు. కానీ ఫలితం అలాగే వచ్చింది. అటువంటపుడు ఆ జూన్ 2 ని ఎందుకు గుర్తు పెట్టుకోవాలి అన్నది ఆంధ్రులలో బలంగా ఉంది. దానికి బదులుగా ఏపీ అవతరణ దినోత్సవంగా అక్టోబర్ 1ని గుర్తించి గౌరవించుకోవడం మంచిదని అపుడే చాలా మంది చెప్పారు. సలహా ఇచ్చారు. ఆ డేట్ కి ప్రాధాన్యత ఏంటి అంటే ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి పదకొండు జిల్లాల ఆంధ్ర రాష్ట్రం విడిపోయి 1953 అక్టోబర్ 1 న ఏర్పాటు అయింది.

ఆ విధంగా చూస్తే ఇపుడు ఉన్న భౌగోళిక స్వరూపంతో రాష్ట్రం ఏర్పాటు అయిన తేదీ అదే కాబట్టి ఆ రోజే ఏపీ ఫార్మేషన్ డే అని చరిత్రకారులు కూడా చెబుతూ వచ్చారు.ః

ఒకవేళ అది కాకపోతే నవంబర్ 1న కూడా చేసుకోవచ్చు అని అన్న వారూ ఉన్నారు. ఎందుకంటే ఉమ్మడి ఏపీ 1956 నవంబర్ 1న ఏర్పాటు అయింది. అప్పటి హైదరాబాద్ స్టేట్ తో కలసి ఏర్పాటు అయింది. పైగా అరవై ఏళ్ల పాటు అలవాటు అయిన అవతరణ దినోత్సవం కాబట్టి ఏ ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. కానీ నాటి బాబు ప్రభుత్వం ఈ రెండు డేట్లను పట్టించుకోలేదు అన్న విమర్శలు ఉన్నాయి. ఇక చూస్తే 2014 నుంచి 2019 మధ్యలో ఏపీ ఫార్మేషన్ డే అనేది లేకుండా పోయింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక నవంబర్ 1 ని ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్స్వంగా గుర్తించింది. గత అయిదేళ్ళుగా అలాగే జరుగుతూ వచ్చింది. అయితే అపుడు కూడా అక్టోబర్ 1 అన్నదే ఏపీకి సరైన ఫార్మేషన్ డే అన్న వారూ ఉన్నారు. అయినా ఇది కూడా బెటర్ డేట్ అని అన్న వారూ ఉన్నారు. ఇపుడు చూస్తే నవంబర్ 1 దగ్గరలో ఉంది. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం గురించి మంత్రులతో ప్రస్తావించారు అని ప్రచారం సాగింది. నవంబర్ 1 ని చేయాలా లేక అక్టోబర్ 1ని చేయాలా లేక గతంలో మాదిరిగా జూన్ 2 న నవ నిర్మాణ దినోత్సవంగా పాటించాలా అన్నది ఆయన ఆలోచనను మంత్రుల ముందు పెట్టి వారి సలహాలను కోరారు.

అయితే మంత్రులు ఏ విధంగా ఆలోచించి చెబుతారో కానీ గత అయిదేళ్ళుగా ఉన్నట్లుగా నవంబర్ 1 నే కంటిన్యూ చేస్తే తప్పేంటి అన్న మాట ఇపుడు వినిపిస్తోంది. జగన్ ప్రభుత్వ విధానాలను తిరగతోడడం వరకూ ప్రభుత్వం చేస్తే చేసి ఉండవచ్చు కానీ చరిత్రలో ఉన్న అంశాలు అందునా రాష్ట్రం పుట్టిన రోజు వంటి సున్నితమైన అంశాల విషయంలో కూడా పునరాలోచన చేయడం అన్నది మంచి విధానం కాదని అంటున్నారు. మరి నవంబర్ 1ని కూటమి ప్రభుత్వం అవతరణ దినోత్సవంగా చేస్తుందా లేదా అన్నది కొద్ది రోజులలో తెలుస్తుంది.

## 'ఇంజనీరింగ్ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్లకు నాలుగో విడత కౌన్సెలింగ్ జరపాలి' హైకోర్టులో పిటిషన్

మొదటి పేజీ తరువాయి

సంభవించాయని, వరదల కారణంగా తన కుమారుడితోపాటు, పలువురు విద్యార్థులు ప్రవేశాలు పొందలేకపోయారని, నచ్చిన బ్రాంచ్‌ల్లో సీట్లు పొందలేకపోయారని ఆమె పేర్కొన్నారు. అందుకే మిగిలి పోయిన సీట్లను నాలుగో విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేయాలని అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా చర్యలు తీసుకోలేదని, అందుకే కోర్టు దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై కోర్టు ఏ విధంగా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

తెలంగాణ బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాల తుది మెరిట్ జాబితా విడుదల.. ప్రకటన వెలువరించిన కాళోజీ హెల్త్ వర్సిటీ

తెలంగాణలో బీఎస్సీ నర్సింగ్, పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన తుది మెరిట్ జాబితాను కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ తాజాగా విడుదల చేసింది. ఈ మేరకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా సీట్లను భర్తీ చేయనున్నారు. తెలంగాణ ఈఏపీసెట్ 2024లో వచ్చిన స్కోరు ఆధారంగా బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం మార్కులతో పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ సీట్ల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇందులో ఎంపికైన వారి వివరాలను వెల్లడించారు.

# పక్కాప్లాన్ చేస్తున్న చంద్రబాబు రికార్డు బద్దలు కొట్టాలని ప్లాన్

మొదటి పేజీ తరువాయి

ఆ దిశగా పని చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం ఉండవల్లి లోని నివాసంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆ పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. అక్టోబర్ 26వ తేదీ నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు మొదలు పెడతామని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు చెప్పారు. వంద రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా ఇస్తామని, వారి కుటుంబ సభ్యులను అన్ని రకాలుగా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు ఆ పార్టీ నాయకులకు చెప్పారు. అలాగే ప్రమాదంలో చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యుల విద్య, వైద్యం కోసం అయ్యే పూర్తి ఖర్చులు మేమే భరిస్తామని, వారికి ఉపాధి కల్పిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులకు చెప్పారు. గతంలో కంటే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు రాష్ట్రవ్యాప్తంగా నమోదు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో నమోదు కావాలని, ఆ దిశగా ప్రతి నాయకుడు పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయాలని, ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీలో ప్రజలు చేరేలా వారిని ఒప్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారని తెలిసింది. ప్రస్తుతం మనం అధికారంలో ఉన్నామని, తెలుగుదేశం పార్టీలో చేరడానికి ప్రజలు కూడా ఆస కూడాక్తి చూపిస్తారని, గతంలో ఉన్న పార్టీ కార్యకర్తలే కాకుండా ఇతరులను కూడా పార్టీలో చేరాలా నాయకులు ప్రయత్నించాలని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు సూచించారని తెలిసింది. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన నాయకులకు పార్టీ అండగా ఉంటుందని, కష్టపడి పనిచేసే నాయకులకు నామినేటెడ్ పదవులు ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నాయకులకు హామీ ఇచ్చారు.

# ఆదిత్య థాకరేపై పోటీకి సిద్ధమైన మిలింద్ దేవరా..!

మొదటి పేజీ తరువాయి

ఆదిత్య ఠాక్రేపై పోటీ చేసే అభ్యర్థుల రేసులో దేవరాతో పాటు మరాఠీ నటుడు సుశాంత్ షెలార్, బీజేపీ అధికార ప్రతినిధి షైన ఎన్‌సీ ఉన్నారు. బీజేపీ, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, శివసేన కలిసి మహాయుతి కూటమిగా ఉన్నాయి. మహా వికాస్ అఘాడి లో కాంగ్రెస్, శివసేన , శరద్ పవార్ నేతృత్వంలోని NCP ఉంది. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 22 నోటిఫికేషన్ వచ్చింది. అక్టోబర్ 29 నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అక్టోబర్ 30న నామినేషన్ల స్క్రూటీ చేయనున్నారు. నామినేత్ డ్రాషన్ వికు నవంబర్ 4 తేదీ వరకు గడువు ఉంది. నవంబర్ 20న పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. అలాగే 81 స్థానాలు ఉన్న జార?ండ్ అసెంబ్లీకి రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 13న తొలి దశ ఎన్నికల పోలింగ్ జరగ్గా.. నవంబర్ 20న రెండో దశ పోలింగ్ జరగనుంది. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 23న వెలువడనున్నాయి.

## కరెంటు చార్జీల పెంపును అడ్డుకుంటాం..: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమని అన్నారు. డిస్కమ్‌లంటే డిస్ట్రిబ్యూషన్ సంస్థలే తప్ప ఖజానాకు కంట్రిబ్యూషన్ చేసే కంపెనీలు కాదని సూచించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదు.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రమని అన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. అదనపు ఆదాయం కోసం.. 18 వేల కోట్ల అదనపు భారం మోపాలన్న కాంగ్రెస్ సర్కారు ఆలోచనే ప్రజా వ్యతిరేకమైనదని విమర్శించారు. విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన చార్జీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు. వివిధ కారణాలు చెప్పి 963 కోట్లు అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేయాలనుకోవటం సరికాదని హితవు పలికారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా తక్షణం రూ. 12 వందల కోట్లు పెంచుకోవటంతో పాటు డిస్కంలు చేసిన 9 ప్రతిపాదనలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్నపుడు పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజల మీద ఒక్క రూపాయి భారం వేయలేదని కేటీఆర్ గుర్తుచేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్ట్ ఉచితంగా నీళ్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి భారం వేయలేదని అన్నారు. సిరిసిల్లలో నేతన్నలకు 10 హెచ్ పీ మీద 50 శాతం సబ్సిడీ కూడా ఇచ్చామని అన్నారు. ఇప్పుడు 10 హెచ్ పీలను 30 హెచ్ పీ ల వరకు పెంచి 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఇళ్లకు 300 యూనిట్లకు దాటితే ప్రస్తుతం ఉన్న రూ. 10 ఫిక్స్‌డ్ ఛార్జీలను 50 కి పెంచాలని చేసిన ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఒక్క సెస్ పరిధిలోనే తీసుకుంటే లక్షా 20 వేలకు పైగా కనెక్షన్లు ఉంటే 75 వేల కనెక్షన్ల వరకు ఎండకాలంలో 300 యూనిట్లకు పైగా వాడుతున్నారని కేటీఆర్ తెలిపారు. కరెంట్ వినియోగమనేది గతంతో పోల్చితే చాలా వరకు పెరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు డిస్కంలు చేసిన ప్రతిపాదన పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉందని విమర్శించారు. ఈ ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. 11కేవీ, 33కేవీ, 220 కేవీ కింద నడిచే పరిశ్రమలకు సంబంధించి అన్నింటిన ఒకే కేటగిరీ లోకి తీసుకురావడం అసంబద్ధమని తెలిపారు. అదానీ ఒక ఫ్యాక్టరీ పెడితే వారికి వర్తించే కేటగిరీనే మా సిరిసిల్లలో సాంచాలు నడిపే పరిశ్రమకు ఉంచాలనుకోవటం హేతుబద్ధమైన నిర్ణయం కాదని అన్నారు. పరిశ్రమలకు సంబంధించి కరెంట్ ను అన్నింటిని ఒకే గాటున కట్టడమంటే సూక్ష్మ చిన్న, మధ్య పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లే అని అన్నారు. ఈ విధమైన కుట్ర చేస్తూ చిన్న పరిశ్రమలకు రాయితీ ఇవ్వకుండా ఉండే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కుంటు పడిందని.. చాలా పరిశ్రమలు తరలిపోతున్నాయని తెలిపారు. ఇంకా ఛార్జీలు పెంచితే పరిశ్రమలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు బేంబేలెత్తేపోతాయని తెలిపారు. కుటీర, చిన్న, పెద్ద పరిశ్రమలను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిస్కంలు చేసిన ప్రతిపాదనలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 12 వందల కోట్లు భరించిందని.. ఈ ప్రభుత్వం ఎందుకు భరించదని కేటీఆర్ ప్రశ్నించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తిడి తెచ్చినా తాము అంగీకరించలేదని తెలిపారు. 10 హెచ్ పీ వరకు సిరిసిల్ల నేతన్నలకు సబ్సిడీ ఇచ్చామన్నారు. నాయి బ్రాహ్మణులు, రజకులకు, ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత విద్యుత్ ఇచ్చే ప్రయత్నం చేశామని తెలిపారు. పదినెలలకే ఎందుకు ఛార్జీలు పెంచే ప్రయత్నం చేస్తున్నారని నిలదీశారు.

## చంద్రబాబు వ్యాఖ్యలపై దేశవ్యాప్త చర్చ జరగాలి..: రేవంత్ షాకింగ్

పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కల్పించేలా చట్టం తీసుకురావాలని భావిస్తున్నట్లు చెప్పారు.ఈ వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సానుకూలంగా మాట్లాడారు. కొత్త జంటలు 16 మంది పిల్లలను కనాల్సిన సమయం ఆసన్నమైందంటూ చెప్పుకొచ్చారు. కొత్తగా పెళ్లి చేసుకున్న జంటలకు 16 రకాల సంపదలు రావాలంటూ తమ పూర్వీకులు ఆశీర్వదించే వాళ్లని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ 16 రకాల సంపదలకు బదులు 16 మంది పిల్లలను కనాలంటూ దీవించాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం దీనికి అనుకూలంగా మాట్లాడారు. దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తే ఎక్కువ మంది పిల్లలను కనాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఓ జాతీయస్థాయి న్యూస్ ఛానల్ నిర్వహించిన డిబేట్‌కు ఆయన హాజరయ్యారు. యాంకర్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. పిల్లలను కనాలంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తారా? అంటూ అడిగిన ప్రశ్నకు సానుకూలంగా మాట్లాడారు రేవంత్ రెడ్డి. స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో దేశ ప్రజల సగటు జీవితకాలం 32 సంవత్సరాలుగా ఉండేదని గుర్తు చేశారు. అప్పట్లో విద్య, వైద్యం, ఆహారం, మంచి నీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉండటం వల్ల జనాభా, కుటుంబ నియంత్రణ అవసరం ఉండేదని రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు అలాంటి దుర్భర పరిస్థితులు లేవని పేర్కొన్నారు. వృద్ధుల సంఖ్య అధికం కావడం దేశానికి నష్టదాయకమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సర్‌ప్లస్‌ను సాధించామని రేవంత్ రెడ్డి చెప్పారు. పుట్టింది ఆడపిల్ల ఇప్పుడు ఆహారం, విద్యుత్ వంటి రంగాల్లో ఎంతో పురోగతిని, అయినా, మగ పిల్లవాడయినా వారిని సంరక్షించుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యల పట్ల అన్ని రాజకీయాలు సానుకూలంగా స్పందించాలని, అసెంబ్లీ, పార్లమెంట్‌లో చర్చ జరగాల్సిన అవసరం ఉందని, దేశానికి ఏది మంచిదో దానిపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

## యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం



గార్ల **(గౌతమ్ న్యూస్):** గార్లప్రభుత్వ జూనియర్ కళాశాల లో యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఐవి రాజకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, మదార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ వాడడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈనాటి కాలంలో యువత డ్రగ్స్ అయినా గంజాయి కుకాన్ హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు ఎక్కువగా అలవాటు అయి వారి ఉజ్వల జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు కావున విద్యార్థులందరూ తగు జాగ్రత్తలు తీసుకొని డ్రగ్స్ కు .దూరంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లైబ్రరీ లక్మలాల్ వేముల రవీందర్, జోగ్య నాయక్, సోమన్న, ప్రసాదరావు, రాంబాబు, డాక్టర్ శ్రీనివాస్,సుజాత,స్రవంతి, సంధ్య,అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు...

## తపస్ మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా యెన్నం మాధవి ఎన్నిక



దుబ్బాక ఆర్. సి **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా యెన్నం మాధవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీర్జా పల్లి, చిన్న శంకరం పెట్ మండలం నుండి ఎన్నికైనట్లు... మెదక్ జిల్లా తపస్ మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వరూప రాణి, సుజాత తెలిపారు. ఎన్నికైన సందర్భంగా మాధవి మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

### తపస్ మెదక్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఆర్ సుజాత



దుబ్బాక ఆర్.సి**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఓటు నమోదు కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండ పోసాన్ పల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా తపస్ మహిళా ప్రధాన కార్యదర్శి ఆర్ సుజాత మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిరామ గౌడ్, చంద్రం, నరేందర్, రాజప్ప, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో మండలమంతటా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్

### బిఎస్ఎన్ఎల్ అధికారి - ఎస్ రామచంద్ర.






టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టెలికాం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల మొబైల్ టవర్ ఇంచార్జ్ ఆఫీసర్ తారాచంద్, టేకులపల్లి మండలంలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు టేకులపల్లి స్థానిక గ్రామ పంచాయతీలో గల బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సర్వీసెస్ గురించి మరియు మొబైల్ సిగ్నల్స్ పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేకులపల్లి మండలంలో బిఎస్ఎన్ఎల్ సేవలు మరింత మెరుగు పరచడం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం వారు గ్రామ పంచాయతీ ఆవరణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎంపీడీఓ రవీందర్ రావు, పంచాయతీ కార్యదర్శి దీప్తి, పంచాయతీ మాజీ సర్పంచ్ సరిత, బిఎస్ఎన్ఎల్ ఆఫీసర్లు బానోత్ సక్రు నాయక్, సుధీర్, బాలాజీ, అశోక్, ఉదయ్, శివరాంజీ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట కొనుగోలుకు సిసిఐ కేంద్రాలను వెంటనే తెరవాలి

### సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం: కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న పత్తి పంట కొనుగోలుకు సిసిఐ కేంద్రాలు వెంటనే తెరవాలని అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తి ఏజెన్సీ జిల్లా ఈ జిల్లాలో ఎక్కువగా గిరిజన ప్రజలు నిరక్షరాసులుగా ఉంటారని వారు కష్టపడి పండించిన పత్తి పంటను గ్రామాల్లో మరి ముఖ్యంగా సుజాతనగర్ మండలం జూలూరుపాడు మండల కేంద్రాలలో ప్రవేట్ వ్యక్తులు కౌంటర్లు ఏర్పాటు చేసుకొని అమాయక గిరిజన ప్రజలను మీ పత్తికి ఎక్కువ ధర కల్పిస్తామని నమ్మబలికి వారి కౌంటర్ వద్ద కాటా అయిన తర్వాత పత్తి బాగోలేదు అని ధరను తగ్గిస్తూ గిరిజన రైతును మోసం చేస్తున్న సంబంధిత అధికారులు ప్రైవేట్ వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో వెలసిన పత్తి కౌంటర్లపై చర్యలు తీసుకొని రైతులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు జిల్లాలో సిసిఐ కేంద్రాలు లేకపోవడం వలన కార్పొరేట్ వ్యవస్థలు విచ్చలవిడిగా గ్రామాలలో పత్తి కౌంటర్లు ఏర్పాటు చేసుకొని తక్కువ ధరలకి విక్రయిస్తున్నారని అలా విక్రయించడం వల్ల ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర రాక రైతు అప్పులపాలై ఆత్మహత్యకు దారి తీస్తున్నాడని అన్నారు కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామాల్లో ఉన్న ప్రతి కౌంటర్లను ఎత్తివేసి దళారీ వ్యవస్థను లేకుండా చేయాలని అన్నారు ప్రభుత్వ పత్తికి 12,000 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు లేనియెడల ధర్నాలు రాస్తారోకులు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, బోడ శీను నాయక్, బోడ గణేష్ నాయక్ ,బానోతు మంజులాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుంది

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ : అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో ఉన్న నిరుపేద గిరిజనులకు అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు అయన భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, కొత్తగూడెం, భద్రాచలం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్ , ఎస్పీ రోహిత్ రాజ్,అధికారులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ



శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో, ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలకు రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 481 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, గిరిజన కుటుంబాలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు అలాగే ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలు చాలా బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు, గిరిజన మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శన, వంటకాలలో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలు, గిరిజన మహిళల గురించి సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు .దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 90.6% గిరిజన సంక్షేమ శాఖ గిరిజన విద్యార్థులు పదో తరగతిలో 92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నదులు, అటవీ సంపద, బిపిఎల్, కె టి పి ఎస్, జెన్కో, భారత్ జల నీటి శుద్ధి కర్మాగారం, సింగరేణి గనులు ఉన్నాయని, నిరుద్యోగులైన అన్ని వర్గాల యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే జీవనోపాధి పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాచలం, పర్ణశాల లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాల పరంగా పర్యాటక శాఖను అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చని, విద్య, ఆరోగ్యం, కల్చరల్ , వ్యవసాయం ఉపాధి అవకాశాలలో జిల్లాకి జిల్లాకి మధ్య పోటీ తత్వం ఉంటే అభివృద్ధి అనేది తప్పనిసరిగా సాధ్యమవుతుందని ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసిస్తున్న మారుమూల ప్రాంత కొండ రెడ్ల గిరిజన విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత గిరిజన రైతులే కాకుండా ఇతర రైతులు కలానుగుణంగా పంటలు పండించుకొని వృద్ధి లోకి రావాలని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్న అధికారులు ముఖ్యంగా గిరిజన గ్రామాలలో కావలసిన మౌలిక సదుపాయాలు విద్యా వైద్యం వ్యవసాయం చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే తప్పనిసరిగా గిరిజనులు అభివృద్ధిలోకి వస్తారని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో వైద్యశాలలు బాగా పనిచేయాలని, మారుమూల ప్రాంతాలలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను సక్రమంగా నడిచే విధంగా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా కావాలని అన్నారు. జిల్లా అభివృద్ధి గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించిన విధానము చాలా బాగుందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం ,విద్య, వ్యవసాయం, ఉద్యానం,సంక్షేమం ,నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, గిరిజన సంక్షేమం, తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్ తో పంచుకున్నారు. డాక్టర్ ప్రభు డేనియల్ రచయిత, సీతా ప్రసాద్ క్లాసికల్ డాన్సర్, వెంకటయ్య ఔషధ మొక్కల పెంపకం, కొండా విజయ్ కుమార్ సినిమా దర్శకుడు, ఎన్ రాజశేఖర్ ఉత్తమ తోట యజమాని, పశువుల అంజన కుమార్ ఆర్టిస్ట్, ఉయ్కే వెంకటలక్ష్మి శానిటరీ నాప్కిన్ మరియు మిల్లెట్ తయారీ తయారీ యజమాని, మోడం వంశీ పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడలిస్ట్, ఏ శంకర్ గాయకుడు, వి కొండలరావు గాయకుడు, డాక్టర్ బుచ్చయ్య గాయకుడు, టి.శ్రీ తేజ నేషనల్ అథ్లెటిక్ బ్రౌన్స్ మెడల్, బట్టు శ్వేత వెయిట్ లిఫ్టింగ్, శ్రీరామ్ శెట్టి కాంతారావు పద్య రచయిత, ఆంగోతి శ్రీనివాసరావు పద్య రచయిత, పి రోశయ్య చౌదరి గాయకుడు, వెంగళ భాస్కర్ పాటల రచయిత, బి రిత్విక శ్రీ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఎస్ సీత రచయిత మరియు కవి, స్నేహ జానపద గాయని, ఎస్ ప్రభాకర చార్యులు రచయిత మరియు కవి, కే దుర్గా చారి రచయిత మరియు కవి, తురిమెళ్ళ కళ్యాణి రచయిత మరియు కవి, ఎస్ కృష్ణమూర్తి రచయిత, నాగరాజశేఖర్ రచయిత, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కవులు రచయితలు శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారి మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, మరియు జిల్లా అధికారులు ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ లో కోరలు చాచుతున్న నల్ల బెల్లం మాఫియా

**పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డోర్నకల్ ఎల్లావుల హరికృష్ణ**

**పోలీసుల అన్నా భయం లేదు ఎక్సైజ్ అధికారులు అన్నా భయం లేదు టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ అన్నా భయం లేదు**

**మూడు పువ్వులు ఆరు కాయలుగా బెల్లం మాఫియా, అక్కడితో ఆగకుండా మరో అడుగు ముందుకేస్తూ**

**గంజాయి నల్లమందు వైపు దారులు వెతుకుతున్న నల్ల బెల్లం మాఫియా**



డోర్నకల్ **(గౌతమ్ న్యూస్):** అధికారులందరినీ గ్రిప్పులో పెట్టుకుని మరింత ముందుకు పోవాలని ప్రణాళికలు రచిస్తున్న మాఫియా ఎవడు ఏమి చేయలేడు అధికారులందరూ మా గుప్పెట్లోనే అని బహిరంగ ధీమా గంజాయి వ్యాపారం కొరకు చత్తీస్గడ్ ఒరిస్సా మహారాష్ట్ర, కాశి లలో విస్తృత పర్యటనలు త్వరలో భారీగా డంపులు ఏర్పాటు చేసుకోనున్న బెల్లం మాఫియా వీరంతా ఎవరో కాదు పోలీసు రికార్డులో ఉన్న బెల్లం మాఫియా వ్యక్తులే బెల్లం కేసుల్లో బెయిల్ పై తిరుగుతున్న వారే సూత్రధారుల వారిని అరికట్టేదెలా అని తలలు పట్టుకుంటున్న అధికారులు ఓ సవాలుగా మారిన బెల్లం మాఫియా,చిన్న మొక్కగా ఉన్నప్పుడే పీకి పారేయాల్సిన అధికారులే ఇష్టానుసారంగా పెరగనిచ్చి వారి అవసరాలు తీర్చుకున్నారు. ఈరోజు ఆ మొక్క కాస్త మహా వృక్షమై అందరికీ విష విషవాయువుని పంచబోతుంది. ఇప్పటికే ఆ వ్యాపారుల వల్ల ఎన్నో కుటుంబాల్లో విషాదాలు ఎంతో మంది భర్తల ప్రాణాలు పోగొట్టుకొని వితంతువులుగా మారిన మహిళలు అయినా కొంచెం కూడా కనికరం లేకుండా మరో ముందడుగు వేస్తూ లిగంజాయి, నల్లమందు, వైపు మల్లున్న బెల్లం వ్యాపారులు ఇప్పటికైనా ఆపకపోతే మరో అడుగు ముందుకేసి డ్రగ్స్ వరకు వెళ్లే అవకాశం ఉంది ఇప్పటికే డోర్నకల్ నలుమూలల గంజాయి వినికిడి ఉంది. ఈమధ్య కొంతమందిపై కేసులు కూడా పెట్టడం జరిగింది. దాన్ని ఆధారంగా చేసుకొని బెల్లం వ్యాపారులు గంజాయి వృత్తి చాలా లాభదాయకంగా ఉంటుందని ఆశతో లిమహారాష్ట్ర చత్తీస్గడ్ ఒరిస్సా కాశీ వరకు ఈ వ్యాపారాన్ని పరిశీలన చేస్తున్నారు ఏజెంట్ల ఎక్కడున్నారు ఎవరెవరు గంజాయి అమ్ముతారు సీక్రెట్ గా తెలుసుకుంటున్నారు డోర్నకల్ మండల మరియు మహబూబాబాద్ జిల్లా సంబంధించిన వ్యాపారులు ఒక రింగుగా ఏర్పడి ఈ వ్యాపారం మొదలు పెట్టబోతున్నారు. త్వరలో ఈ వ్యాపారం కార్యరూపము దాల్చనుంది. అదే జరుగుతే యువత గంజాయి మత్తులో మునగక తప్పదు. ఇప్పటికే నల్ల బెల్లం గుడుంబా వ్యసనానికి అలవాటు పడ్డ యువత రేపు గంజాయి కి కూడా అలవాటు పడితే మరెన్నో కుటుంబాలు సర్వ నాశనం అయ్యే అవకాశం ఉంది ఇలాంటి వ్యాపారులను క్షమిస్తే అది మహా పాపం అవుతుంది. లిఈ వ్యాపారులపై కఠినంగా లాఠి జడిపించాల్సిందే

## నాగర్ కర్నూల్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీకి రక్తదానం!!!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం జనుంపల్లి గ్రామానికీ చెందినా మౌనిక అనే డెలివరి పేషెంట్ ప్రభుత్వ హాస్పటల్ లో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా ఆమెకు ఓ నెగటివ్ బ్లడ్ ఉంటేనే ఆపరేషన్ చేస్తామని డాక్టర్స్ నిర్ధారించడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కడ దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ మహేందర్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి బిజినపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన నాగరాజ అనే యువకుడు స్పందించి రక్తదానం చేసి అమెకు అందించడం జరిగింది. కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మహేందర్ మాట్లాడుతూ ఆరోగ్యావంతమైన యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగర్ కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ మహేందర్, నాగరాజు, సాయి, ఆశ వర్కర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు.

### రుద్రాక్ష మొక్కను అందజేసిన మొక్కల రాజశేఖర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కలెక్టరేట్ భవన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కి రుద్రాక్ష మొక్కను అందజేసిన కె. ఎన్.రాజశేఖర్ (మొక్కల రాజశేఖర్)114వ మనకి బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రశంసలు అందుకున్నరు. గవర్నర్ ఆ మొక్కను చూసి ఈ రుద్రాక్ష మొక్క నార్త్ ఇండియా లోని హిమాలయ పర్వతాల్లో పెరుగుతుందని సంతోషించి దీనిని నేను హైదరాబాద్లోని రాజ్ భవన్ లో నాటు తానని వారు ఈ సందర్భంగా మొక్కల రాజశేఖర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారి మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## కేయూ వైస్ ఛాన్సలర్ ను కలిసిన మందకృష్ణ మాదిగ



హనుమకొండ **(గౌతమ్ న్యూస్):** ఇటీవల కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నియమితులైన ప్రతాపరెడ్డిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, ఇతర నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నేతలు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
శనివారం - 26 - అక్టోబర్ - 2024

## రైతాంగ సమస్యలపై ఈనెల 28 న కలెక్టర్ కార్యాలయం ముట్టడి

### ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ తెలిపారు. ఏఐకెఎస్ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో శుక్రవారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు తీసుకున్న పంటరుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా సరైన చర్యలు తీసుకోకుండా కాలాయాపన చేస్తోందని ఆరోపించారు. రైతుబంధు స్థానంలో ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం ఊసేలేకుండా పోయిందన్నారు. ధరణి సైటులో లోపాలున్నాయని ధరణి రద్దు చేసి కొత్త రెవిన్యూ చట్టం తీసుకువస్తామని చెపుతున్న ప్రభుత్వం నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఏఐకెఎస్ చేపడుతున్న కలెక్టరేట్ ముట్టడికి రైతాంగ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం, సలిగంటి శ్రీనివాస్, గుగులోత్ రామచందర్, నరాటి రమేష్, సపావత్ రవి, యాస రోశయ్య, సీతారామరెడ్డి, పద్దం విజయలక్ష్మి, పాండవులు బిక్షం, వాడే లక్ష్మి, కోటి నాగేశ్వరరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు

# ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి

### ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ : సింగరేణి లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు సింగరేణి యాజమాన్యం మరియు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో హైదరాబాద్లో అక్టోబర్ 23 నుంచి 26 వరకు జరుగు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మూడోవ రోజు ముగింపు కార్యక్రమానికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో సింగరేణి డైరెక్టర్ (పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి , సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసి నాయకులు జనక్ ప్రసాద్ తో పాటు నాయకులు ఎల్.ప్రకాశ్, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, వంగ వెంకట్, ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, ఎం.రాంచంద్రారెడ్డి, భాజీసైదా, వి.మల్లికార్జున్, ఎస్ వి.రమణ మూర్తి తో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఇండియా వారి మైనింగ్ డివిజన్ కు సంబంధించిన విధివిధానాలు, సింగరేణి లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం తో అనుసరించవలసిన విధి విధానాలు తదితర అంశాల పై నాయకులకు శిక్షణ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా కు చెందిన లెక్చరర్ లు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నీ 5,7వార్డు లలో రోడ్ల పరిస్థితులను పరిశీలించిన డోర్నకల్ శాశనసభ సభ్యులు



మరిపెడ (గౌతమ్ న్యూస్): మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నీ 5,7వార్డు లలో రోడ్ల పరిస్థితులను పరిశీంచిన డోర్నకల్ శాశనసభ సభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్. జాటోతు రాంచంద్రు నాయక్. ఎమ్మెల్యే



మాట్లాడుతూ మునిసిపల్ కేంద్ర పరిధిలో ఉన్న రోడ్లు, డ్రైనేజి, పరిస్థితులను తెలుసుకొని ఎక్కడ ఎక్కడ సమస్య తీవ్రత అక్కడ త్వరగా పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 5,7 వార్డులలో విద్యుత్ దీపాలను త్వరగా పెట్టించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. నియోజకవర్గనికి 130 కోట్లు నిధులు 10నెలలలో తీసుకొని వచ్చామని తెలిపారు. టీ యాఫ్ఐడిస్ నిధులు రూ. 10 కోట్లు, అమృత్ భారత్ నిధులు రూ. 70 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. అన్ని పనులు కూడా టెండర్ల దశలో ఉన్నాయని త్వరలో అన్ని ప్రారంభంఔతాయని, రానున్న రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర రెడ్డి, మరిపెడ మున్సిపల్ టౌన్ అధ్యక్షులు షైక్. తాజుద్దీన్, మిషన్ భగీరథ డి ఈ స్వామి సింగ్, మున్సిపల్ కమిషనర్, మైనార్టీ నాయకులు మొహమ్మద్ ఆఫ్సర్, మండల నాయకులు గుండగాని వెంకన్న, పానుగోతు రాంలాల్, షైక్ అఫ్జల్, గంధసిరి బిక్షపతి, నర్సింహా రెడ్డి, షానవాజ్, ప్రమోద్, మహేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడినిర్మాణంలో

# అందరు భాగస్వాములు కావాలి!

### నూతన ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీల్యా నాయక్ పిలుపు!



నవాబు పేట(గౌతమ్ న్యూస్): మండల కేంద్రంలో లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ నూతన గుడి నిర్మాణంలో లంబాడీలు అందరూ భాగస్వామ్యం కావాలని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ, ఆలయ నిర్మాణ కమిటీ నూతన మండల అధ్యక్షులు వద్యావత్ నీల్యా నాయక్ పిలుపునిచ్చారు. జడ్చర్ల నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,దుష్యంత్ రెడ్డి గార్ల పూర్తి సహకారంతో రాబోయే రెండు సంవత్సరాలలో నూతన గుడి నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు. త్వరలోనే మండల పరిధిలో గల అన్ని లంబాడి తండాలను నూతన కమిటీ ఆధ్వర్యంలో లంబాడిల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను లంబాడి ప్రజలకు వివరిస్తామని,గుడి నిర్మాణంలో అన్ని తాండాల నుండి ఆర్థిక సహాయం చేసి సహకరించాలని వారు కోరారు. లంబాడీలు వారి వారి పార్టీలలో పనిచేస్తూ జాతి హక్కుల కోసం అందరూ కలిసిమెలిసి ఉండాలని వారు కోరారు. త్వరలోనే నూతన కమిటీ ఆధ్వర్యంలో గౌరవ శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గారికి కలిసి గుడి నిర్మాణం కోసం సహకరించాలని కోరనున్నట్లు వారు తెలిపారు. వచ్చే ఫిబ్రవరి 15న లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను మీ అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. నూతన కమిటీ నిర్మాణంలో నన్ను మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని తండాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు రెడ్యనాయక్ కు లేదు

### ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసింది బీఆర్ఎస్ పార్టీనే రైతులను నిరుద్యోగులను ముంచింది కెసిఆరే తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబమే బాగుపడింది నియోజకవర్గ వనరులను దోచుకుతున్న కుటుంబం రెడ్య నాయక్ ది .: ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు - డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్.



డోర్నకల్ (గౌతమ్ న్యూస్): 17వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని మోపిన కేసీఆర్ కి - కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు. - డోర్నకల్ ఎమ్మెల్యేగా 30 సంవత్సరాలు పాలించి 3 డోర్నకల్ పట్టణానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి 3 కూడా అమలు చేయలేని రెడ్యనాయక్ డోర్నకల్ - నడిబొడ్డున సమావేశాలు పెట్టడం విడ్డూరంగా ్ ఉందని ఏద్దేవ చేశారు. డోర్నకల్ కు వచ్చే నైతిక 2 హక్కు రెడ్యానాయక్ కి లేదు. నియోజకవర్గంలో - అభివృద్ధి లేకుండా వెనక బడి పోవడానికి ముఖ్య కారకుడే రెడ్యా అని తెలిపారు. ఓవైపు బియ్యం దందా మరోవైపు ఇసుక దందా చేసుకుంటూ నియోజకవర్గ వనరులను దోచుక తిన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు కాకముందే కేసీఆర్ చేసిన అప్పులో 56 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు కట్టిందని ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చుకుంటూ ప్రతి సమస్యను అధిగమించుకుంటూ ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ ప్రజల మన్నల్ని పొందుతుందని తెలిపారు 500కే గ్యాస్, ఉచిత బస్సు, పేదలకు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీలను అలాగే ఇందిరమ్మ ఇళ్లను కూడా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని 10 ఏళ్లలో నిరుద్యోగులను పట్టించుకోని కేసీఆర్ వచ్చిన ఈ ఎనిమిది నెలలోనే దాదాపు 55వేల ఉద్యోగాలు నింపి దేశానికే ఆదర్శవంతమైన పాలన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. త్వరలోనే రైతులందరికీ రైతు భరోసా కూడా అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తెలియజేసేదని తెలిపారు . డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ డోర్నకల్ పట్టణానికి నియోజకవర్గానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి త్వరలో భారీగా నిధులు తేబోతున్నారని ఆ నిధులతో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ రైతు ధర్నాలో రైతులు కరువయ్యారని ధర్నాకు ప్రజలు ఎవరూ రాలేదని వచ్చినవారు పెయిడ్ కార్యకర్తలు మాత్రమేనని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా రైతులకు జరిగిందని మరి కొంతమందికి మరో నెలలో పూర్తిచేసి 31 వేల కోట్ల రూపాయల రైతు రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని ఇప్పటికే 18 వేల కోట్లు రుణమాఫీ చేసింది మరో 13 వేల కోట్లు మరో నెలలో పూర్తి చేయనుంది ఇలా ఓవైపు ఉద్యోగాలు మరోవైపులు రైతు సంక్షేమాలు మరోవైపు స్త్రీ సంక్షేమం మరోవైపు స్టార్ట్ కంపెనీలు హైదరాబాద్ అభివృద్ధి ఇలా ఒక్కొక్కటిగా ప్రతిదీ రాష్ట్ర బడ్జెట్ అనుకూలంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.


## శ్రీనగర్ పంచాయతీలో రూ.29 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ, ఎదురుగడ్డ, గౌండ్ల రామవరం గ్రామాల్లో రూ.29లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైన్ల నిర్మాణానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల వ్యంతో నిర్మించిన శ్రీనగర్ కాలనీ గ్రామ పంచాయతి కార్యాలయాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్షంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఇజిఎస్, డిఎంఎఫ్టి, ఎస్డిఎఫ్ తదితర నిధులతో గడిచిన పదకుండు నెలలకాలంలో కోట్లాది రూపాయల వ్యంతో రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందని, ప్రతిపాదనలు పంపిన అభివృద్ధి పనులను త్వరలో అనుమతులు లభిస్తాయని తెలిపారు. నూతనంగా శ్రీనగర్ గ్రామ పంచాయతీకి నిర్మించిన కార్యాలయంతో ప్రజలు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. సాయిబాబా గుడి వద్ద నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ఆ ప్రాంతాలకు వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని, త్వరలో పూర్తిస్థాయిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, తహసీల్దార్ కె వి ప్రసాద్, ఎంపిడివో చలపతిరావు, పంచాయతి రాజ్ డిఈ రామకృష్ణ, ఎంపివో శ్రీనివాస్, ఏఈ శివలాల్ నాయకులు, ఇరిగేషన్ ఏఈ వెంకటస్వామి, ఎస్ కె సాబీర్ పాషా, కంచర్ల చంద్రశేఖర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్ చాంద్, పెద్దబాబు, పూనెం శ్రీనివాస్, అన్వర్ పాషా, కోళ్ల పద్మ, జగన్, కళ్లెం సత్యనారాయణ, ధనలక్ష్మి, రత్నకుమారి, బలరాం నాయక్, అర్జునరావు, బోళ్ల లక్ష్మ రెడ్డి, బైకాని కృష్ణ, పూర్ణచందర్ రావు, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు చేసిన మందులకు రసీదు తప్పనిసరి



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): రైతులకు విక్రయించిన గురువుల మందులకు ఎరువులకు షాపు యజమానులు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి శశికాంత్ పేర్కొన్నారు మండలంలోని పలు గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా షాపుల్లోని రికార్డుల తనిఖీ చేయడంతో పాటు స్టాక్ రిజిస్టర్ ను క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ వరంగల్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా షాపు యజమానులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు రైతులు కొనుగోలు చేసిన ఎరువులు పురుగుల మందులు కు డీలర్లు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని లేని పక్షంలో వారిపై చర్యలు తప్పమన్నారు ప్రతి షాప్ లో స్టాక్ బోర్డుతో పాటు విక్రయించే వస్తువులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు పొందుపరచాలని ఆయన ఆదేశించారు లేని పక్షంలో షాపుల లైసెన్స్ ఉన్నదా అధికారుల ఆదేశానుసారము రద్దు చేయడం జరుగుతుందన్నారు వీరి వెంట ఏ ఈ ఓ లు తదితరులు ఉన్నారు

## సీపీ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం




హనుమకొండ(గౌతమ్ న్యూస్): హనుమకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ఇది నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను హెచ్చరించారు. అనంతరం డిసిపి ఏసిపి ఇన్స్పెక్టర్లు ఎస్ఐలను పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, కేసు దర్యాప్తుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

## హనుమకొండ జె ఎన్ ఎస్ స్టేడియంలో క్రీడ పోటీల నిర్వహణ



హనుమకొండ(గౌతమ్ న్యూస్): హనుమకొండలోని జె ఎన్ ఎస్ స్టేడియంలో డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ అధ్యక్షతన అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందవచ్చునని తెలిపారు.

# వీధి కుక్కలు పట్టివేత



**మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రణవేణి సుజాత**



**సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో మెట్పల్లి మున్సిపల్ పరిధిలో వీధి కుక్కలను పట్టడం జరుగుతుంది మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వీధి కుక్కలను ఏబీసీ అనగా అనిమల్ బర్త్ అండ్ కంట్రోల్ సెంటర్కు తరలించడం జరుగుతుందని తెలిపినారు మొత్తము 42 వీధి కుక్కలను పట్టడం జరిగిందని తెలిపినారు ఈ కార్యక్రమంలో ముజీబ్ వీధి కుక్కలు పట్టే సిబ్బంది పాల్గొన్నారు**

## రెండు ద్విచక్ర వాహనాలు డికొని ఇద్దరు మృతి



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణ శివారు లోని వెల్లుల్ల రోడ్డులో ఎదురు ఎదురుగా రెండు ద్విచక్ర వాహనాలు డి , ఒకరి మృతి మరొకరి పరిస్థితి విషమం, మెట్పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించిన స్థానికులు, స్వామి(42) వెల్లుల్ల గ్రామం తీవ్ర గాయాలు,మృతి చెందిన వ్యక్తి శ్రీనివాస్(50) బండ లింగాపూర్ గ్రామానికి చెందిన వాడిగా సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. గాయపడిన వ్యక్తి స్వామి చికిత్స గురించి నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకువెళుచుండగా మార్గమధ్యంలో మరణించినాడు

## శానిటేషన్ వర్కర్స్ మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ధర్నా



పోలవరర(గౌతమ్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్( సిఐటియు ) ఆధ్వర్యంలో ఈరోజు బుట్టాయిగూడెం లోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద శానిటేషన్ వర్కర్స్ మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ధర్నా చేయడం జరిగింది. అనంతరం జిల్లా ఏడి షరీఫ్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం. నాగమణి మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో తేదీన ప్రభుత్వం జీవో నెంబర్ 413 విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం స్కూల్ శానిటేషన్ వర్కర్స్ మరియు నైట్ వాచ్ మెన్ వేతనాల కోసం 6,435.40 లక్షలు మరియు టాయిలెట్ క్లినిక్ కోసం 2352.03 లక్షల రూపాయలు రిలీజ్ చేసినట్లు జీవోలు ఇచ్చారు. కానీ జులై, ఆగస్టు,సెప్టెంబర్ వరకు స్కూల్ ఆయాలకు వేతనాలు ఇవ్వలేదు. మూడు కోట్ల నలభై ఐదు లక్షల రూపాయల రావాల్సి ఉంది వీరికి వెంటనే వేతనాలు చెల్లించాలని, 300 మంది విద్యార్థులకు ఒక ఆయన నియమించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని పునః పరిశీలన చేయాలని అన్నరు. విద్యార్థుల ఎక్కువ మంది ఉండడం వల్ల పని భారం పెరిగిందని అన్నారు. 50 మంది విద్యార్థులకు ఒక ఆయన నియమించాలని అన్నరు. వీరికి కనీస వేతనం అమలు చేయాలి ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనం చెల్లించాలి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలి, శానిటేషన్ పరికరాలు గ్లౌజులు మాస్కులు, సానిటేషన్, ఫినాయిల్, చీపుర్లు మొదలగునవి ప్రభుత్వమే ఇవ్వాలి,సెలవులు ఇవ్వాలి, శానిటేషన్ వర్కర్లందర్నీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోని వెంకటలక్ష్మి, రత్నకుమారి, నాగమణి, మంగ, సంధ్య, సోమలమ్మ, రామలక్ష్మి, గంగాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మరిపెడ మున్సిపల్ కేంద్ర పరిధిలో నీ మాకుల తండలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు, దుప్పట్లు, ప్లేట్లు పంపిణీ కార్యక్రమం



మరిపెడ (గౌతమ్ న్యూస్): మరిపెడ మున్సిపల్ కేంద్ర పరిధిలో నీ మాకుల తండలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు, దుప్పట్లు, ప్లేట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఉన్న సౌకర్యలను సక్రమంగా ఉపయోగించాలని, మధ్యాహ్న భోజనం సరిగా పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు చదవడం కోసం ఈ సౌకర్యలను కల్పించిన బోడ రమేష్ నాయక్, అమ్ము నాయక్, రవి నాయక్, మకుల తండా యువకులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మున్సిపల్ టౌన్ అధ్యక్షులు షైక్. తాజుద్దీన్, మునిసిపల్ కమీషనర్, మిషన్ భగీరథ డి ఈ, మరిపెడ ఏ ఇ,స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సృజన మైనార్టీ నాయకులు మొహమ్మద్ ఆఫ్సర్, మండల నాయకులు గుండగాని వెంకన్న, పానుగోతు రాంలాల్, షైక్.అఫ్జల్,శ్రీపాల్ రెడ్డి, గంధసిరి బిక్షపతి, నర్సింహా రెడ్డి, షానవాజ్, బయ్యా బిక్షం,ప్రమోద్, బల్లం రవి, మహేందర్, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల హక్కుల కోసం గళం విప్పిన ప్రజా గొంతుక తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు

మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): సిపిఐ తెలంగాణ రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శిగా ఎన్నికై మొట్టమొదటిసారిగా మహబూబాబాద్ కు విచ్చేసిన తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు కి ఘన సన్మానం. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శిగా ఇటీవల ఎన్నికై మొట్టమొదటిసారి మహబూబాబాద్ జిల్లా సమితి సమావేశానికి విచ్చేసిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు పై పూలవర్షం కురిపించారు. అనంతరం మండలాల వారీగా నియోజక వర్గాల వారీగా శాలువాలు కప్పి, బొకేస్ అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంతో అనుబంధం మరువలేనిది, భవిష్యత్తులో మానుకోట ఉద్యమానికి అండగా ఉంటానని ఎప్పుడు పిలిచినా మానుకోట కు వస్తానని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడిగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా శీనన్న ఎన్నో సేవలు అందించిండిని అణగారిన వర్గాల ప్రజల కోసం పోరాటాలు చేశాడని తెలంగాణ ఉద్యమంలో శీనన్న చేసిన పోరాటం మరువలేనిది, పేదల ఇంటి స్థలాల కోసం పేదల హక్కుల కోసం గళం విప్పి కేసులు నిర్బంధాలు ఎన్ని పెట్టిన భయపడకుండా ఎదిగాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, వరిపల్లి వెంకన్న, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, తండా సందీప్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, బానోతు లింగ్యా నాయక్, మేక వీరన్న, కీదాసు రమేష్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, ఎండి మహమూద్, వంకాయలపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ గారు



కురవి(గౌతమ్ న్యూస్): కురవి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లింగ్యతండా (బి ) కు చెందిన మాలోత్ బుజ్జి,/సెట్రాం, భూక్య సక్కు /భీమా, బానోత్ పద్మ /చీన్య.మరియు సీరోల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గారు, ఎంపీడీవోగారు, కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం,నాయకులు మాలోత్ హరిలాల్, మాలోత్ రమేష్ నాయక్,మాలోత్ మాంజ్యాజి నాయక్, మాలోత్ లింగ్య నాయక్.మాలోత్ రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.జై హింద్ (డి యస్ రమేష్ )...

## తెలంగాణా ఉద్యమనేత కోదండరాం ను సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తెలంగాణా ఉద్యమ నేత, శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం ను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. పాల్వంచ పర్యటన కు వచ్చిన కోదండరాం మండల పరిధిలోని జగన్నాథపురం పెద్దమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనను దేవాలయం వద్ద ఘన స్వాగతం పలికి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, బానోత్ బాలాజీ, బాదర్ల జోషి, కామాచారి తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మురళీ నాయక్

### శంతన్ రామరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మురళీ నాయక్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. శుక్రవారంనాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మురళీ నాయక్ కు ముఖ్యమంత్రితో దిగిన చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ మానుకోట నియోజకవర్గ అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికలు రచిస్తున్న మురళీ నాయక్ మనకు ఎమ్మెల్యే గా ఉండడం అదృష్టమన్నారు. గత కొద్దిరోజులుగా హైద్రాబాద్ లో మకాం వేసి ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి నియోజకవర్గంలోని సమస్యపై చర్చించారన్నారు. రానున్న రోజుల్లో మానుకోటకు మహర్దశ పట్టనుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు ప్రజలందరికీ మౌళిక వసతుల కల్పనతో పాటు మానుకోట సుందరీకరణకు అడుగులు పడబోతున్నాయన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం నిత్యం శ్రమిస్తున్న మురళీ నాయక్ పై అక్కసుతో కాంగ్రెస్ డి.ఎన్.ఏ లోపించిన కొందరు విషం కక్కుతున్నారని ఆగ్రహం వెళ్లగక్కారు. వారందరికీ తను చేస్తున్న అభివృద్ధి పనులే చెంపపెట్టని వ్యాఖ్యానించారు. మురళీ నాయక్ కు తమపర భేదం లేదని నియోజకవర్గ ప్రజలందరూ తన వాళ్లే అని అనుకునే గొప్ప వ్యక్తి అన్నారు. రాబోయే రోజుల్లో మానుకోట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందనడంలో ఏలాంటి సందేహంలేదన్నారు. అందరికోసం శ్రమిస్తున్న మురళీ నాయక్ కు పార్టీ కార్యకర్తలు, ప్రజల అండదండలు ఎప్పుడూ వుంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకూ చేరుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలూ సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు ఘనపురపు అంజయ్య, పదవ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎల్దండి వెంకట్ రెడ్డి, యువ నాయకులు కొండి సాయికిరణ్ నేత, సిరిపురం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఉనికి లేకుండా చేస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్



మానుకోట జిల్లా ప్రతినిది(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి - షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్. ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కులను మహబూబాబాద్ మండల కేంద్రానికి గాను అలాగే పట్టణ కేంద్రానికి, గాను మొత్తం కల్యాణ లక్ష్మి - షాది ముబారక్ 33 చెక్కులను గాను 33లక్షల ,3వేల,828 రూపాయలను అందచేశామన్నారు. ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గత టిఆర్ఎస్ పాలనలో ఏ కార్యకర్తను గాని నాయకుల్ని గాని పట్టించుకోకుండా వాళ్ళిష్టానుసారంగా పరిపాలన



చేశారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేల కోట్లు వెనకేసుకుని తెలంగాణను భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. సోషల్ మీడియా మాధ్యమాల్లో బిఆర్ఎస్ నాయకులు కావాలని కాంగ్రెస్ నాయకుల మీద ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ఇష్టసారంగా విపరీతంగా ట్రోలింగ్స్ చేస్తూ పైన అసభ్యకరమైన పోస్టులను సోషల్ మీడియాలో ప్రచురిస్తూ ఈ యొక్క తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజాపాలనను చూసి ఓర్వలేక కావాలని ప్రజలను రెచ్చగొట్టే విధంగా వారి యొక్క రాజకీయ సౌలభ్యం కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ యొక్క ఉనికి లేకుండా చేసి తీరుతామని వారి యొక్క వైఖరిని మార్చుకోవాలని ఖండించారు. అలాగే నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త నాయకులు ఇందిరమ్మ కమిటీలో పేరు లేదని పెట్టలేదని ఎవరు గాని ఎలాంటి అపోహాలకు పోవద్దని కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తని నాయకున్ని గుండెల్లో పెట్టి చూసుకుంటానని వారికి రాబోయే రోజుల్లో కచ్చితంగా సముకుచితమైన స్థానాన్ని కల్పిస్తానని వారిని ఉన్నతమైన పదవులలో కూర్చోబెట్టే బాధ్యత నాది, అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేసి రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ సత్తా ఏంటో చూపించాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు పోతరాజు రాజు, శ్రీను, శ్రీనివాస్, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, బోల్ల రాజు, ఎడ్ల రమేష్, అదేవిధంగా ధూపాతి వినయ్, ఫరూక్, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు పార్టీ శ్రేణులు లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కన్వీనర్లకు గుర్తింపు!!

### సోషల్ మీడియా కన్వీనర్లకు పదవులు!!

### వనపర్తి ఎమ్మెల్యే కృషి అభినందనీయం!!!

### వనపర్తి సోషల్ మీడియా కన్వీనర్ డి, వెంకటేష్ వెల్లడి

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ల పాత్ర కీలకమని కాబట్టి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ నామినేటెడ్ పదవులను ఇవ్వాలని తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మన మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులకు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్యులకు ఆదేశాలు జార్ చేశారు, హైదరాబాద్ లో పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కరీంనగర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వనపర్తి సోషల్ మీడియా కన్వీనర్ ధ్యారా పోగు వెంకటేష్ తెలిపారు, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి కృషి ఫలితంగా సోషల్ మీడియా కన్వీనర్లకు గుర్తింపు రావడం ఎంతో డి, వెంకటేష్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు ఎప్పుడైనా గుర్తింపు ఉంటుందని అందుకు నిదర్శనమే ఈరోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ గౌడ్ వనపర్తి



డి, వెంకటేష్ సోషల్ మీడియా కన్వీనర్

ఎమ్మెల్యే మేఘా రెడ్డి ,ఒక గొప్ప నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఈ రాష్ట్రంలో సోషల్ మీడియా కన్వీనర్లు చేసిన కృషిని కష్టాన్ని చూసి ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు, రాష్ట్రంలో దేవాదాయ శాఖ తో పాటు మార్కెట్ యార్డు ఇందిరమ్మ కమిటీ చైర్మన్, తో పాటు ఇతర చైర్మన్ పదవులు నామినేటెడ్ పోస్టుల పార్టీలో సోషల్ మీడియా కన్వీనర్లకు ప్రథమ ప్రార్ధనత కల్పించాలని ప్రత్యేకత ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం డిజిటల్ ఎంత కార్డులు అందజేయాలని పిసిసి అధ్యక్షుడు నిర్ణయం తీసుకొని ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు, రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ కుమార్ కు స్పష్టమైన ఆదేశాలు చేశారని వెంకటేష్ తెలిపారు, ఇంతకాలం పార్టీ కోసం కష్టపడి ఎన్నో ఒడిదుడుకులు ఆటుపోటులు ఎదుర్కొని పనిచేసినందుకు గుర్తించిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్లు అందరు కూడా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు, క్రియాశీలకంగా మొట్టమొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే పనిచేసే ఈరోజు అంకితభావంతో పనిచేయడం వల్లనే ఈ గుర్తింపు లభించిందని ఆయన అన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి తోపాటు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన సోషల్ మీడియా కన్వీనర్ల తరపున ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు,

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న తేరాల రమేష్ బాబు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): రైతుల పక్షపాతిగా ఉంటూ,రైతులకు చేదోడు, వాదోడుగా ఉంటూ. వ్యవసాయంలో లాభసాటి విధానం లో ఎలా ముందుకు వెళ్ళాలి అనే అంశాలను



రైతులకు తెలియజేస్తూ ఏ రకమైన సాగుచేస్తే రైతురాజుగా మారుతాడు, పంటల సాగువిదానం, తదితర అంశాల పై దాదాపు 12 నెలల పాటు డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ట్రైనింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో ఘనంగా సన్మానించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచి మండలంకు గోల్డ్ మెడల్ తీసుకొచ్చినా తేరాల రమేష్ బాబు (వేణు ) మండల ప్రజలు, పలు గ్రామాల రైతులు, యువకులు,ప్రజలు అభినందించారు.

## సకాలంలో గర్భిణీ స్త్రీల నమోదు, డ్రైడే ను పరిశీలించిన

### సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట మున్సిపాలిటీ హౌసింగ్ బోర్డ్ కాలనీ మరియు రామన్నపేట్ కాలనీ సబ్ సెంటర్ బేస్తాబజార్ యుపిఎస్సి మహబూబాబాద్ ను పర్యవేక్షించి న సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సకాలంలో గర్భిణీ స్త్రీలను నమోదు చేసి వారికి వైద్యాధికారి తో పరీక్షలు చేయించి టీకాలు వేయాలి, ఆ తర్వాత గవర్నమెంట్ హాస్పిటల్ యందు పరీక్షలు నిర్వహించి ముందుగా డెలివరీ డేట్ ను తెలియజేయాలి. గవర్నమెంట్ హాస్పిటల్ నందు నార్మల్ డెలివరీ అయ్యేట్లు చూడాలి, అలాగే డెలివరీ అయిన తర్వాత శిశువుకు టీకాలను అందించాలని, అలాగే మురికి గుంతలలో తిమోపాస్ బ్లీచింగ్ చల్లించడం జరిగింది. అలాగే ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత, అంగన్వాడి టీచర్ హేమ, ఆశాలు జనని, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విశాల భారతి మరియు తొలివెలుగు పత్రిక పై తొర్రూరులో పిటిషన్ వేసిన బిఆర్ఎస్ నాయకులు



తొర్రూరు(గౌతమ్ న్యూస్): విశాల భారతి మరియు తొలివెలుగు పత్రికలలో ప్రభుత్వ భూదాన్ భూముల విషయంలో అక్రమాలు జరిగినవి అని అందులో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రమేయం ఉందని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడి) దయాకర్ రావుని అనుమానిస్తున్నారని అసత్య ఆరోపణలు ఎర్రబెల్లి దయాకర్ రావు పై మరియు పార్టీని అప్రతిష్ట పాలు చేయుటకు అసత్యవ్రాతలు రాసినందునా సంబంధిత డిజిటల్ పత్రిక యాజమాన్యాలు మరియు ఎడిటర్ల పైన చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తోరూర్ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు తోరూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉపేందర్ కి పిటిషన్ పెట్టారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రామిని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, తొర్రూర్ మండల మరియు పట్టణ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, సీనియర్ నాయకులు కర్నే నాగరాజు, కాలు నాయక్, గూగులోతు శంకర్, జాటోతు రమేష్ నాయక్ , జాటోత్ సురేష్ నాయక్, అబ్బాస్, నలమాస సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటుంది

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు




వరంగల్ (గౌతమ్ న్యూస్): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం 37 మంది లబ్ధిదారులకు 37 లక్షల నాలుగువేల 92 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని, పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి -షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైన వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.



## బోల్లేపల్లి లో ఉచిత కంటి పరీక్ష కేంద్రం నిర్వహించిన

### శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా, గూడూరు మండలం, బొల్లెపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ సుమారు 150 మందికి కంటి పరీక్షలు ఉచితంగా చేసిన లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రోయ్యూరు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ లయన్ డాక్టర్ ధరావత్ రెడ్డి నాయక్, డి ఓ ఏ అంగోత్ అఖిల్. గూడూరు మండలం బోల్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు మా ప్రజలకు ధన్యవాదాలు. శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారి ఇంకా ముందు ముందు అన్ని గ్రామాలలో, మండలాల్లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారిలో లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యలు సురేష్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటే ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ షేపార్డ్ సెక్రటరీ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, శ్రీసత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ డి ఓ ఏ డాక్టర్ ఆంగోత్ అఖిల్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, బోల్లేపల్లి గ్రామ నాయకులు, ప్రజలు ఉన్నారు.

## బయ్యారం మండలంలో విద్యుత్ వినియోగదారుల అవగాహన కార్యక్రమం



బయ్యారం(గౌతమ్ న్యూస్): విద్యుత్ శాఖ డిఇ ఆధ్వర్యంలో వినియోగదారులకు భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినియోగదారులతో బిపిఎల్ పథకం గురించి చర్చించారు. అనధికార సేవలను క్రమబద్ధీకరించడానికి సిబ్బందికి సూచించబడింది.అనంతరం కొత్తపేట సెక్షన్ భీమ్లతండా గ్రామంలో విద్యుత్ శాఖ రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించి విద్యుత్తు ప్రమాదాలను అరికట్టాలని రైతులు ఇంటి వద్ద మోటార్లు, ఇళ్లలో ఎర్తింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పాడైన సర్వీస్ వైరును మార్చాలని వారు కోరారు.కెపాసిటర్లు అమర్చాలని మరియు ఆటో స్టార్టర్లను తొలగించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కొత్తపేట ఏఈ, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు .



## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

# ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేత

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు




మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ప్రియంబర్స్మెంట్ విడుదల చేయాలి. స్కాలర్షిప్లు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమం తప్పదు.



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఎమ్మార్వో భగవాన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ స్కాలర్షిప్లు పెండింగ్లో ఉండటం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్కాలర్షిప్లు విడుదల కాకపోవడం వల్ల పేద విద్యార్థులకు చదువు అనేది అందని ద్రాక్షగా మారిందని తెలిపారు ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్కాలర్షిప్లు మరియు టింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాకు కన్వీనర్ గుగులోత్ సూర్యప్రకాష్, జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు గుండ్ల రాకేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, ప్రవీణ్, మహేష్, వినయ్ పాల్గొన్నారు.

## 13వ డివిజన్ లో ఉన్న సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





వరంగల్ (గౌతమ్ న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని 13 డివిజన్ల లో ఉన్న సమస్యల పై మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మరియు మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు నిర్వహించారు.

## కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలతో 'కుడ' ఏర్పాటుకు జీవో నెంబర్ 177 జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

**కూనంనేని విజ్ఞప్తితో సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం.**

**జంట పట్టణాల అభివృద్ధికి 'కుడ' దోహదపడుతుంది కూనంనేని.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ హెచ్ఎండిఏ తరహాలో కొత్తగూడెం అర్బన్ డవలప్మెంట్ అథారిటీ (కుడ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో నెంబర్ 177 జారీ అయ్యింది. 'కుడ' ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంగా ప్రభుత్వం జీవో జారీచేసింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు పారిశ్రామిక ప్రాంతాలుగా రోజురోజుకు విస్తరిస్తున్నాయని, షెడ్యూల్ భూములు, సింగరేణి, ఇతర పరిశ్రమల భూములు ఎక్కువగా ఉండటంతో 'కుడ' ఏర్పాటు వలన ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాదించేందుకు దోహదపడు తుందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను అభివృద్ధిలో మహానగరాలకు ధీటుగా అభివృద్ధి సాధించాలంటే 'కుడ' ఏర్పాటు తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 'కుడ'ఏర్పాటుకు ఆమోదం తెలిపి జీవో జారీచేసింది కూనంనేని తెలిపారు. అనతికాలంలో జంట పట్టణాలతోపాటు నియోజకవర్గం ఊహించని రీతిలో అభివృద్ధి సాదిస్తుందని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. తన విజ్ఞప్తిపై స్పందించి 'కుడ' ఏర్పాటుకు జీవో జారీచేసిన ప్రభుత్వానికి కూనంనేని అభినందనలు తెలిపారు.

## కరెంట్ షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



తొర్రూరు(గౌతమ్ న్యూస్): వెలికట్ట గ్రామంలో మన్నెం పద్మయ్య ఇల్లు కరెంట్ షాట్ సర్క్యూట్ తో ఇంట్లో మంటలు అంటుకున్నాయి స్థానికులు నీటితో మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు అయినా మంటలు అదుపులోకి రాకపోవడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయింది, అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అర్పడం జరిగింది, అయినా దాదాపు 3లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగింది అని బాధితులు వాపోతున్నారు, తొర్రూరు పట్టణం డివిజన్ గా వున్న అగ్నిమాపక కేంద్రం లేకపోవడం మరిపెడ బంగ్లా నుండి అగ్నిమాపక సిబ్బంది చేరుకునే లోపే పూర్తిగా కలిపోతున్నాయి, ఇప్పటికైనా తొర్రూరు పట్టణంలో అగ్నిమాపక కేంద్రం నిర్మించాలని అగ్నిలో కలిపోకుండ అస్తి నష్టని తగ్గియొచ్చని స్థానికులు కోరారు.

## గాయాలపాలైన జర్నలిస్ట్ అజ్మీర సక్రాం ను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



డోర్నకల్(గౌతమ్ న్యూస్): డోర్నకల్ మండలం బూర్గుపహాడ్ గ్రామ శివారులోని దుబ్బ తండాకు చెందిన జర్నలిస్ట్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైనాడు. చికిత్స అనంతరం ఆయనను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, సక్రాం ను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో డోర్నకల్ మండలం కాంగ్రెస్ నాయకులు తల్లూరి గంగాధర్, , అఖిల్, నజీర్ పాషా, వంకాయలపాటి రామారావు, బుల్లెట్ వెంకట్, ఇస్లావత్ అనిల్, బాదావత్ శోభన్, ఇస్లావత్ రాజేష్, ఇస్లావత్ వినోద్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు,గీత కార్మికుల రక్షణ కోసమే కాటమయ్య కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వరంగల్(గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో కులవృత్తుల ప్రోత్సాహానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని, కల్లు గీతకార్మికుల రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని శిక్షణ పొందిన కల్లుగీత కార్మికులకు 194 మందికి కాటమయ్య రక్షణ కవచం(భద్రత కిట్) లను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుపంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడన్నలకు వారి కుటుంబాలకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా



ఉంటుందని అన్నారు.గౌడన్న లకు గత ప్రభుత్వాలు ఒక్క రూపాయి కూడా ఉపయోగపడేలా పథకాల రూపొందించలేదని,నిత్యం గౌడన్నలు సుమారు 15 నుంచి 30 చెట్ల వరకు ఎక్కుతూ తమ జీవనోపాధిని వెల్లదిస్తున్నారన్నారు.కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్లపైకి వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా కల్లుగీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు.కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని, ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. అత్యంత ప్రమాదకర వృత్తిలో ఉన్న కల్లు గీతా కార్మికుల ప్రాణాలను రక్షించేందుకు కాటమయ్య రక్షా కవచాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్నట్లుతెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను బలోపేతానికి కృషి చేయడంతో పాటు వారి సంక్షేమానికి, భద్రతకు భరోసా ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పుష్పలత, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి శంకరయ్య,తహసీల్దార్ విజయ్ సాగర్,ఎంపీడీఓ వెంకటరమణ రాష్ట్ర కల్లుగీత కార్మిక అధ్యక్షుడు బొమ్మగాని యాదగిరి గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ మరియు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు గౌడ కుల సంఘం నాయకులు, గీతా కార్మికులు మరియు రాష్ట్ర జిల్లా మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం




బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల ఎలక్షన్ కోఆర్డినేటర్ గుగులోత్ రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలను సందర్శించి 19 ఫారం పంపిణీ చేశారు. టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్ష సంకా బద్రి నారాయణ కోరారు. బుధవారం బయ్యారం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ , గర్ల్స్ కేజీబీవీ జీకేపేట, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటాపురం, ఉప్పలపాడు, బాలికల ఉన్నత పాఠశాల, రంగాపురం యుపిఎస్ తదితర పాఠశాలలో ఓటర్



నమోదు అవగాహన కల్పించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు గుగులోత్ మోహన్ నాయక్ ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ ముఖ్య అతిధుగా హాజరై మాట్లాడుతూ రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు టి ఎస్ అధికారిక అభ్యర్థి,రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేయుచున్న పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించడం ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకుందాము అన్నారు. గతంలో మెరుగైన పిఆర్సి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు పిఆర్టియు కృషి మూలంగానే సాధ్యమైందన్నారు. ప్రమోషన్లు బదిలీలు వేలాది సంఖ్యలో కల్పించిన ఘనత పి ఆర్ టి యు టి ఎస్ కే దక్కింది అన్నారు. మోడల్ స్కూల్,కేజీబీవీ లలో బదిలీలు జరిపించడంలో శ్రీపాల్ రెడ్డి కృషి ఎనలేనిదని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యల సాధన మరియు పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం పోరాట కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో అట్టి ఉద్యమ కార్యచరణకు ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు యద్దనపూడి గాయత్రి, మారుపాక రమేష్, పృథ్వి రాజు, సునీత, రామారావు, నరసింహారావు, మోత్కూరు వెంకటేశ్వర్లు, ఇస్లాం శీను, బి. సుధాకర్ తదితర బాధ్యులు పాల్గొన్నారు..

## ఎస్ఎఫ్ఎ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



మహబూబాబాద్(గౌతమ్ న్యూస్): ఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండల తహసీ ల్దార్ కార్యాలయం ముట్టడించారు. 8 వేల కోట్ల స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పట్ల మధు, కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ నేతృత్వంలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఎస్ఎఫ్ఎ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహబూబాబాద్ మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయం ముందు బైఠాయించి స్కాలర్షిప్లు విడుదల చేయాలని నినాదాలు చేశారు. గత నెల రోజులుగా స్కాలర్షిప్లు విడుదల చేయాలని దశలవారీగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సైతం బంద్కు పిలుపునిచ్చినా ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో అబ్కారీ శాఖకు మంత్రి ఉన్నాడు కానీ, విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విడ్డూరంగా ఉందని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుండ్ల రాకేష్, పట్టణ నాయకులు రంజిత్, పుచ్చకాయలు చరణ్, బొందు, వినయ్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఈనెల 28న వరంగల్ క్రాస్ రోడ్ లో మెగా రక్తదాన శిబిరం

**పొంగులేటి శీనన్న జన్మదిన వేడుక సందర్భంగా ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ పాలేరు యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ వివరాలు వెల్లడించిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షుడు భూక్యా సురేష్ నాయక్**



ఖమ్మం.(గౌతమ్ న్యూస్): ఖమ్మం : మన ప్రియతమ నాయకులు... ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి... తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 28న సోమవారం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కేక్ కట్టింగ్ అనంతరం శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా తుంబూరు దయాకర్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి శీనన్న అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని సురేష్ నాయక్ కోరారు.

## ఇకనుండి డేట్ అఫ్ బర్త్ ప్రూఫ్ ఆధార్ కార్డు కాదు: సుప్రీంకోర్టు




హైదరాబాద్(గౌతమ్ న్యూస్): ఒక వ్యక్తి వయస్సు నిర్ధార ణకు స్కూల్ సర్టిఫికెట్ ను ప్రామాణికంగా తీసుకోవా లని, సుప్రీంకోర్టు స్పష్టం చేసింది, ఆధార్ కార్డు ఆధారంగా నిర్ణయానికి రాకూడదని పేర్కొంది, పదవతరగతి ధ్రువీకరణ పత్రాలను మాత్రమే ప్రామాణికంగా తీసుకో వాలని..ఆధార్ కార్డు ఆధారంగా నిర్ణయానికి రాకూడదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తికి పరిహారం చెల్లించేందుకు ఆధార్ కార్డును ఆమోదిం చిన పంజాబ్- హర్యానా హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు గురువారం రద్దు చేసింది. జువైనల్ జస్టిస్ పిల్లల సంరక్షణ - రక్షణ చట్టం, 2015లోని సెక్షన్ 94 ప్రకారం స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్లో పేర్కొన్న పుట్టిన తేదీ నుండి మరణించినవారి వయ స్సును నిర్ణయించాలని న్యాయమూర్తులు సంజయ్ కరోల్, ఉజ్జల్ భుయాన్లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. విశిష్ట గుర్తింపు అథారిటీ ఆఫ్ ఇండియా, దాని సర్క్యులర్ నం. 8/2023 ప్రకారం, డిసెంబర్ 20, 2018 నాటి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంకు సంబంధించి ఒక ఆధార్ను పేర్కొన్నట్లు మేము గుర్తించాం . ఆధార్ కార్డ్ ను వయస్సు నిర్ధారణ పత్రంగా భావించరాదని పేర్కొన్న విషయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. హక్కుదారు-అప్పీలెంట్ల వాదనను అంగీకరించింది ధర్మాసనం. అతని స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ ఆధారంగా మరణించిన వ్యక్తి వయస్సును లెక్కిం చిన మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని సమర్థించింది. మృతుడి ఆధార్ కార్డుపై ఆధారపడి హైకోర్టు అతని వయస్సు 47 సంవత్సరా లుగా అంచనా వేసింది. పాఠశాల లీవింగ్ సర్టిఫికేట్ ప్రకారం అతని వయస్సును లెక్కించినట్లయితే, మరణించే సమయానికి అతని వయస్సు 45 సంవత్సరాలు కాబట్టి ఆధార్ కార్డు ఆధారంగా మరణించిన వ్యక్తి వయ స్సును నిర్ణయించడంలో హైకోర్టు పొరపాటు చేసిందని, ఈ సందర్భంగా గుర్తు చేసింది.

## త్వరలో అంగన్వాడి విద్యార్థులకు యూనిఫాంలు



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో ఫ్రీ ప్రైమరీ చదువుకుంటున్న చిన్నారులకు యూనిఫామ్ అందించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది, ఒక్కొక్క చిన్నారికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని ప్రణాళిక సిద్ధం చేసింది, ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్య సించే విద్యార్థులకు యూనిఫాం అందిస్తున్న రాష్ట్ర సర్కార్ తాజాగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు సైతం ఇవ్వాలని నిర్ణయించింది. త్వరలోనే యూనిఫాం పంపిణీకి అధికారులు సిద్ధం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 823 అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న 7,482 మంది చిన్నారులను అధికారులు గుర్తించారు. వీరిలో 3,778 మంది బాలురు, 3,855 మంది బాలికలు ఉన్నారు. మలి విడతలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులం దరికీ ప్రభుత్వం యూనిఫాం అందజేయనుంది. త్వరలోనే యూనిఫాం దుస్తుల్లో చిన్నారులు సందడి చేయనున్నారు. యూనిఫాంలోనే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు కూడా కనిపించనున్నారు. ఇందుకు అవసరమైన వస్త్రాన్ని ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు పంపించింది. దస్త్రాన్ని మహిళా సంఘాల సభ్యులు కుడుతున్నారు. మరికొద్ది రోజులోనే సీఎం రేవంత్ రెడ్డి.మంత్రుల నేతృత్వంలో లాంఛనంగా యూనిఫాం పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది.

## కాటారం ప్రభుత్వ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన




భూపాలపల్లి (గౌతమ్ న్యూస్): విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి జీవితాలు అంధకారం చేసుకుంటున్నారని, యువత డ్రగ్స్ బారిన పడకుండా మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని, యాంటీ డ్రగ్స్ వాలంటరీ , కళాశాల లైబ్రేరియన్ రాచకట్ల విజయ అన్నారు. డ్రగ్స్ అవగాహనపై కాటారం ప్రభుత్వ కళాశాలలో, ప్రిన్సిపాల్ ఎన్, నర్సయ్య ఆదేశాల మేరకు ఈరోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ..సురక్షితమైన వాతావణంలో విద్యార్థులు తమ చదువు కొనసాగించాలని.. మరింత బాధ్యతాయుత మైన పౌరులుగా అభివృద్ధి చెందడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రాచ కట్ల విజయ తెలిపారు. డ్రగ్స్ లాంటి మహమ్మారిని నిర్మూలించడానికి విద్యార్థుల తల్లిదండ్రుల అవసరం ఎంతైనా ఉందన్నారు. మాదకద్ర వ్యాల వైపు విద్యార్థులు మొగ్గు చూపకుండా ఉండేం దుకు వాళ్లను మానసికంగా సిద్ధం చేయడానికి ఈ కమిటీ ఏర్పడిందని, ఆమె పేర్కొన్నారు. మాదకద్రవ్యాల విషయంలో తోటివారి ఒత్తిడిని నిరోధిం చేందుకు అవసరమైన నైపుణ్యాలతో యువతకు శిక్షణ ఇవ్వడం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్, బుర్ర రాజబాబు గౌడ్ తో పాటు అధ్యాపకులు, రెడ్డి మల్ల యాకూబ్, పోటు తిరుపతి, బరిగెల సంపత్, బొక్క స్వామి, గుగులోతు దేవోజి లతోపాటు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### : సిపి అభిషేక్ మహంతి



కరీంనగర్ (గౌతమ్ న్యూస్): విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, పోలీస్ అధికారులు కొనియాడారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఈరోజు పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విధుల్లో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ, సమాజంలో శాంతిభద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషి పట్ల ప్రజలకు అవగాహన కలిగే విధంగా ఈ సైకిల్ ర్యాలీ ఉపయోగపడు తుందని, సీపీ తెలియ జేశారు. కరీంనగర్ జిల్లా కమిషన రేట్ పరిధిలోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు నగరంలోని పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, తదితరులుపెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ.. బస్టాండ్ ఇన్ గేట్, ఇందిరా చౌక్, రాంనగర్ పాత లేబర్ అడ్డా మీదుగా, శివ థియేటర్ జంక్షన్, కెమిస్ట్రీ భవన్ మీదుగా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్, త్రీ టౌన్ మీదుగా కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీసు స్టేషన్ తిరిగి బస్ స్టాండ్ మీదుగా పోలీసు హెడ్ క్వార్టర్స్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ జయ్ కుమార్ లతో పాటు పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు వేలకు చేరిన బీజేపీ సభ్యత్వ నమోదు

### బీజేపీ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్



ఖానాపురం(గౌతమ్ న్యూస్): నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం మండలంలో మూడు వేల కి చేరువలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు జరిగిందని భారతీయ జనతా పార్టీ ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్ మాట్లాడుతూ గత నెల రోజులుగా సాగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో చురుకుగా సాగుతుందన్నారు. గత 10 సంవత్సరాల బీజేపీ పాలనలో సాగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఎప్పుడు లేని విధంగా ప్రజలలో చైతన్యం వచ్చిందన్నారు.దీంతో ఖానాపురం మండలంలో పెద్ద సంఖ్యలో స్వచందంగా ఆన్ లైన్ ద్వారా బీజేపీ సభ్యత్వం నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ నెల 30 వ తేది వరకు జరుగు సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతూ ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖానాపురం మండలంలో 20 గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారన్నారు.మండలం లో 4 నుంచి 5 గ్రామ పంచాయతీ సర్పంచులు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలువబోతున్నామని, మరొక ఆరు గ్రామాల్లో గెలుపు, ఓటమిని నిర్ణయించే శక్తి గా మండలంలో భారతీయ జనతా పార్టీ బలపడిందని తెలిపారు.

## యూరప్ లోని లాత్వియా లో పిహెచ్ డి అడ్మిషన్ పొందిన సంతోష్ యాదవ్

### అభినందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్




ఖానాపురం (గౌతమ్ న్యూస్): నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం మండలం మనుబోతులగడ్డకు చెందిన రామతార - ఐలయ్య దంపతులు పుత్రుడు రాగం సంతోష్ యాదవ్ యూరప్ లోని లాత్వియా లో పిహెచ్ డిలో అడ్మిషన్ పొందారు.కాగా ఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా ఎంబీఏ 'మాస్టర్స్ డిప్లమా' ను స్వీకరించారు. కెసిఆర్ కి ఎంతో ఇష్టమైన గ్రామీణ వ్యవసాయ ఆర్థిక విభాగంపై పిహెచ్ డీలో అడ్మిషన్ పొందిన విషయాన్ని తెలుసుకొని ప్రత్యేకంగా సంతోష్ ను అభినందించారు.బీఆర్ ఎస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, పురుషోత్తం యాదవ్ వీరివెంట ఉన్నారు.

## బీసీ సంఘర్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా మాధవశంకర్



నర్సంపేట (గౌతమ్ న్యూస్): బీసీ సంఘర్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా లక్నేపల్లి గ్రామానికి చెందిన లింగాల మాధవశంకర్ (అడ్వకేట్ ) నియామకమయ్యారు. జిల్లా కన్వీనర్ గా బూరుగు జలంధర్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులుగా పాలడుగుల నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గా సబిందేర్ ప్రసాద్ లను నియమించారు. జాతీయ అధ్యక్షులు వి జి ఆర్ నారగోని ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి రాజ మొగిలి ఈమేరకు ప్రకటించారు.సంఘం ఆశయాలకు,నియమాలకు అనుగుణంగా బహుజనుల రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని రాష్ట్ర,జాతీయ అధ్యక్షులు పిలుపునిచ్చారు.

## 'అది ఎప్పటికీ జరగదు'.. పాకిస్థాన్‌కు ఫరూక్ అబ్దుల్లా వార్నింగ్!




న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులకు పాకిస్థాన్‌లోనే మూలాలు ఉన్నాయని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం, నిరంతర దాడులు చేయడం ఆపాలని పాకిస్థాన్‌ను హెచ్చరించారు. ఇరుదేశాలు స్నేహితులుగా కలిసి ఉండేందుకు ఇస్లామాబాద్ మార్గాన్ని వెతకాలని, లేదంటే పరిస్థితులు ప్రమాదకరంగా మారుతాయని ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. అయతే జమ్ముకశ్మీర్‌లో ఇటీవల ఉగ్రదాడులు ఎక్కువైన సంగతి తెలిసిందే. గురువారం కూడా బారాముల్లాలో ఆర్మీ వాహనంపై జరిగిన దాడిలో ఇద్దరు సైనికులు, ఇద్దరు పౌరులు మృతిచెందారు. అంతకు మూడు రోజుల ముందు ఆరుగురు నిర్మాణ కార్మికులు, ఓ డాక్టర్‌ను ఉగ్రవాదులను కాల్చి చంపారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. దాడులకు పరిష్కారం కనుగొనే వరకు ఇవి కొనసాగుతూనే ఉంటాయని, సరైన పరిష్కారం కనుగొనేందుకు కేంద్రంతో కలిసి పని చేస్తామని చెప్పారు. వీటికి మూలాలు తమకు తెలుసని, అమాయక ప్రజల్ని చంపే ఘటనలను 30 ఏళ్లుగా కళ్లారా చూస్తున్నానని అన్నారు. సామాన్యులతోపాటు ఎంతో మంది సైనికులు అమరులయ్యారని తెలిపారు. 'ఇలా తరచూ దాడులకు పాల్పడితే పాకిస్థాన్‌లో కశ్మీర్ భాగమవుతుందని ఆ దేశం తప్పుడు ఉద్దేశంతో ఉంది. అదెప్పటికీ జరగదు. ఎందుకు పాకిస్థాన్ ఈ దాడులకు విధ్వంసానికి పాల్పుడుతోంది. వారి స్వంత భవిష్యత్తునే ఎందుకు నాశనం చేసుకుంటుంది. మేమేమీ పాకిస్థాన్‌లో భాగం కాదు' అని ఫరూక్ అబ్దుల్లా తెలిపారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ పురస్కారం ను అందుకున్న -స్విమ్మర్ రాజు




ఖానాపురం(గౌతమ్ న్యూస్): గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై చేస్తున్న కృషికి గాను బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలానికి చెందిన కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ పురస్కారం - 2024ను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , ఒరిస్సా రాష్ట్రాలలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా , స్వచ్ఛందంగా , సామాజిక మార్పు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మానవతావాదులను వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించిన వారికి , రక్తదానం చేస్తున్న వారికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ , వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి మదర్ థెరిస్సా , సామాజిక అంశాలపై అవగాహన కలుస్తున్న యువకులకు స్వామి వివేకానంద , విద్య అభివృద్ధి కోసం చిన్న పిల్లలను ప్రోత్సహిస్తున్న వారికి డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం , దళిత , గిరిజన చైతన్య పరిచేవారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , అన్నదాతలకు డొక్కా సీతమ్మ , ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణ , కవులకు గుర్రం జాషువా , సంగీత నేపథ్యంలో ఉన్నవారికి లతా మంగేష్కర్ లాంటి భారత దేశ మహనీయుల స్ఫూర్తితో జాతీయ పురస్కారం - 2024 ను ఐ.ఎం.ఎ హాల్ సత్తెనపల్లి , పల్నాడు జిల్లా , అమరావతి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెల్ప్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ , ఫౌండర్ కంచర్ల బుల్లిబాబు ఆధ్వర్యంలో అందించారు. ఇందులో రక్తదానంపై సేవలందించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్ రిజర్వు ( ఏ.ఆర్ ) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా , ఖానాపురం మండలం , రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ). గత 20 సంవత్సరాలుగా స్వయంగా నేను 36 సార్లు రక్తదానం చేయడం , తలసేమియా చిన్నారుల కోసం 63 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,645 మందికి ఉచితంగా రక్తం అందించడం , 5 రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం , దీనితోపాటు అన్నదానం , అవయవదానం , విద్యాదానం , హరితహారం , స్వచ్ఛభారత్ , కరోనా ( కోవిడ్ - 19) కష్టకాలంలో ప్లాస్మాదానం ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను ఈ పురస్కారానికి ఎంపిక చేసి , పురస్కారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సూపరిడెంట్ ఆఫ్ సి.ఎస్.సి కోర్టు హైదరాబాద్ పి.వి.పి అంజనీ కుమారి , ఎన్.రామచంద్రరావు , హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ కంచర్ల బుల్లిబాబు , రమ్య , మహాలక్ష్మి చేతుల మీదుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ పురస్కారం - 2024 " ను స్విమ్మర్ రాజు అందుకున్నారు. ఈ పురస్కారాన్ని రక్తదాతలందరికీ అంకితం చేస్తున్నాను. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు , బంధుమిత్రులకు , నా యొక్క గురువులకు , వరంగల్ పోలీస్ శాఖ వారికి , రక్తదాతలకు , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ , నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు స్విమ్మర్ రాజు తెలిపారు.

## రిజర్వేషన్‌ను అడుక్కోవడం మానేసి..అడగడం నేర్చుకోవాలి..!



బీసీలకు రాజ్యాధికారం, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు, మా వాటా మాకే, బీసీల కులగణన వంటి పతాక శీర్షికలతో మన దేశంలోని ప్రముఖ రాజకీయ పార్టీలు, మేధావులు, మీడియా సంస్థలు, విద్యావేత్తలు, ఉన్నత విద్యావంతులు, బీసీ సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగ ఉద్యోగులు, కవులు, రచయితలు తదితరులు చేస్తున్న భావ ప్రకటనలు, సామాన్య ప్రజల మధ్య చర్చలు ఎనిమిది దశాబ్దాలకు చేరువలో ఉన్న స్వాతంత్ర్య భారతాన్ని నేడు తీవ్రంగా ప్రభావితం చేస్తుందనడం నిర్వివాదాంశం. ప్రపంచానికి భారతదేశం ఓ ఆశాకిరణం అంటూ మన ప్రధాని నరేంద్ర మోడీ, బీసీ డిక్లరేషన్ అంశాలతో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వంటి దేశ నాయకులు సైతం నేటి భవిష్యత్తు భారతంలో బీసీ సమాజం పాత్ర కీలకమని విశ్వసిస్తున్నారు. దాదాపు దేశ జనాభాలో 50 శాతం పైగా వున్న బీసీలు కొన్ని దశాబ్దాలుగా కొంతమంది నాయకుల స్వార్థపూరిత ఓటు బ్యాంకు రాజకీయాలతో విద్యా, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో వెనుకబడి వున్నారని, ప్రజాస్వామ్య, లౌకిక భారతంలో సమాన అవకాశాలు పొందలేకపోయారని గణాంకాలతో సహా కొంతమంది మేధావులు, ప్రజాప్రతినిధులు విశ్లేషిస్తున్నారు.

### రాజ్యాధికారం ద్వారానే మార్పు సాధ్యం!

చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అవసరమని, మా హక్కుల కోసం మా పోరాటం అంటూ బీసీల పోరుబాట ప్రారంభమైంది. స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తోంది. ఏది ఏమైనా భారత్ లాంటి దేశంలో ప్రజల జీవితాల్లో మార్పు కేవలం రాజ్యాధికారం ద్వారానే సాధ్యపడుతుందని, కొన్ని దశాబ్దాలుగా రాజ్యాధికారం కొంతమంది చేతుల్లోనే ఉందని, ఆ తీరు మారి ప్రజల తీర్పుల్లో మార్పు రావాలనే ఆలోచనలు బలంగా వ్యాపిస్తున్నాయి. శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులుగా బీసీలు ఎదిగి రాష్ట్ర ముఖ్యమంత్రులుగా, దేశ ప్రధానమంత్రులుగా వున్నప్పుడే ఆశించిన మార్పు బీసీల జీవితాల్లో కనిపిస్తుందని, అందరికీ సమాన అవకాశాలు ఇస్తూనే, ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహం అందిస్తే మన దేశం ప్రపంచానికి దిక్సూచిగా మారుతుందని గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

### మేమూ పాలకులమే..!

1970లో అనంతరామన్ కమిషన్ నివేదిక, 1982 లో మురళీధరరావు ఏకసభ్య కమిషన్, తెలంగాణ ఆవిర్భావం తర్వాత బి.యస్ రాములు నేతృత్వంలోని తొలి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ వంటివి ఎన్నో విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలు చాలా వెనుకబడి వున్నారని వివరించాయి. నేడు దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయి నుంచే బీసీల రాజకీయ చైతన్యం కొత్త మలుపులు తిరుగుతోంది. ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో, అసెంబ్లీ, లోక్‌సభల్లో బీసీల గొంతుకలు వినిపించడం లేదు. మనమంతా కలిసి దేశంలో సగం భాగమై వున్నా కూడా "మన పాలన" ఏమయ్యిందంటూ కారణాలు వెతుక్కుంటున్నారు బీసీలు. ఇన్నాళ్లు కేవలం పనివాళ్లు గానే వుంటూ పాలించే వారిగా ఎదగలేకపోయామని, కనీసం మన పిల్లల భవిష్యత్తులను మార్చుకుందామని అనుకుంటున్నారు.

### ఐక్యతే భవిష్యత్తుకు పునాది!

కొన్ని దశాబ్దాల పరిణామ క్రమం గమనిస్తే కొంతమంది బీసీ నాయకులే తమ స్వార్థ పూరిత రాజకీయ పదవుల కోసం కొంతమం ది అగ్రకులాల రాజకీయ నాయకుల వద్ద బీసీ జెండా వాడుకున్నారని, కుల సంఘాలను త్యాగం చేశారని తెలుస్తోంది. బీసీ కుల సంఘాల్లో కూడా కొన్ని కులాలకు చెందిన కొంతమంది నాయకుల ఆధిపత్య ధోరణే నేటి బీసీల అనైక్యత, వర్గపోరుకు కారణమని మేధావులు, విద్యావేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్ స్థాయి అధికారులు వంటివారు సైతం అభిప్రాయపడుతున్నారు. అడుక్కోవడం మానేసి అడగడం నేర్చుకోవాలంటున్నారు. కనీసం ఇప్పటినుంచైనా ఎన్ని జెండాలు మన మధ్య వున్నా "బీసీల ఎజెండానే బీసీల రాజ్యాధికారం" కావాలని తమ సందేశాలను వినిపిస్తున్నారు. బీసీల సంఘటితమే నేడు చారిత్రాత్మక అవసరమని, బీసీల ఐక్యత ఓటు రూపమై బ్యాలెట్ బాక్సులో నిక్షిప్తం కావాలని బీసీల అభ్యున్నతికై పాటుపడే వ్యక్తులను నాయకులుగా మార్చాలని ఆశిస్తున్నారు.

### ప్రశ్నించే గళాలు కావాలిప్పుడు..!

దేశవ్యాప్తంగా కొన్ని సందర్భాల్లో కొన్ని రాజకీయ వేదికల ద్వారా "మేము మాత్రమే పాలించగలం" అంటున్న కొంతమంది అగ్రకులాల నాయకులకు "బహుజనులం.. మేమేం తక్కువ కాదని చూపాల్సిన సందర్భం ఆసన్నమైంది. ఒక దగ్గర "ఆకలితో వున్న నలుగురు వ్యక్తులకు పది మందికి సరిపడా భోజనం ఇచ్చి, ఇంకో దగ్గర ఆకలితో ఉన్న ఇంకో 52 మందికి 25 మందికి సరిపడే భోజనం ఇచ్చి ఆకలి తీర్చుకోమంటే ఎలా? అని ప్రశ్నించే కలాలు, గళాలు కావాలిప్పుడు నేటి బీసీల జీవితాల్లో మార్పు కోసం..! ఆకలి బాధ అందరికీ ఒక్కటే అయినప్పుడు న్యాయం జరగాలి.

### జనాభా ప్రాతిపదికన అవకాశాలు..

ప్రస్తుత తరుణంలో బీసీల కులసంఘాల నాయకులు వారి రాజకీయపార్టీల కతీతంగా ఏకాభిప్రాయానికి రావాలి. గంటలు గంటలు చర్చలు, రాజకీయ నాయకులపై విమర్శలు మాని, గతాన్ని వదిలేసే మౌనంగా బీసీలు ఐక్యమయ్యే పనులు చేస్తూ పోవాలి. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీల వాణి ఓటు రూపమై ప్రతిధ్వనిస్తే బీసీల ప్రాతినిధ్యం అన్ని రంగాల్లో త్వరలోనే ఈ దేశం చూస్తుంది. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ వారి రాజకీయ, సామాజిక చైతన్యం, సంఘటితం వంటి అంశాలను బీసీలు ఆదర్శంగా తీసుకొని జనాభా ప్రాతిపదికన అన్నిరంగాల్లో అందరికీ సమాన అవకాశాలు కోసం అడుగులు వేయాల్సిందే. ప్రస్తుత పరిస్థితిలో బీసీలంటే కేవలం కొన్ని కులాల సమూహాలు కావు..! కొన్ని దశాబ్దాలుగా రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో సమాన అవకాశాలు పొందలేకపోయి వివక్షతకు గురైన స్వాతంత్ర్య భారతంలోని ఓ మెజారిటీ ప్రజల వర్గం. బీసీల పోరాటమంటే కొన్ని అగ్రకులాల అవకాశాలకు వ్యతిరేకం కాదు. కనీసం తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు కావాలని న్యాయబద్ధంగా కదిలిన కొన్ని కోట్ల మంది తల్లిదండ్రుల అంతరంగపు ప్రయత్నం.

## అంతరిక్ష చెత్త.. అమాంతం పైపైకి

### వేల టన్నులు పెరిగిన స్పేస్ జంక్


తాజాగా మరో కృత్రిమ ఉపగ్రహం ముక్కలై మరింత పెరిగిన చెత్త

మానవ, పారిశ్రామిక వ్యర్థాలతో అవనిపై అమాంతం పెరుగుతున్న చెత్తకొండలతో ఎంతో ముప్పు పరిణమిస్తోంది.

ఇవి చాలవన్నట్లు ఇప్పుడు ఏకంగా అంతరిక్షంలోనూ చెత్త పేరుకుపోతోంది. భూమిపై వ్యర్థాలను పునశ్శుద్ధి కర్మాగారాల ద్వారా అయినా కాస్తంత వదిలించుకోవచ్చుగానీ అంతరిక్ష చెత్తలోని నట్లు, బోల్ట్‌లు, ఇతర భాగాలు అలాగే పేరుకుపోయి కొత్త కృత్రిమ ఉపగ్రహాలకు 'అంతరిక్ష బాంబుల్లా' తయారయ్యాయి. పాడైపోయిన పాత ఉపగ్రహాల శిథిలాల స్పేస్‌జంక్ ఇప్పుడు అంతర్జాతీయ ప్రయోగాలకు పెద్ద అవరోధంగా మారింది.

### పేలిపోయిన ఇంటెల్‌శాట్ 33ఇ

యూరప్, మధ్య ఆఫ్రికా, పశ్చిమాసియా, ఆస్ట్రేలియా ప్రాంతాల్లో కమ్యూనికేషన్ సేవలందిస్తున్న ఇంటెల్‌శాట్ 33ఇ ఉపగ్రహం నాలుగు రోజుల క్రితం పనిచేయడం మానేసింది. 2016 ఆగస్టులో బోయింగ్ సంస్థ ఈ శాటిలైట్‌ను డిజైన్ చేసింది. పనిచేయడం మానేసిన కొద్దిసేపటికే అది పేలి 20 ముక్కలుగా కక్ష్యలో చెల్లాచెదురుగా పడిందని యూఎస్ స్పేస్ ఫోర్సెస్ స్పేస్(ఎస్4ఎస్) సంస్థ ధృవీకరించింది. ఇలా అనూహ్యంగా ఉపగ్రహాలు అంతరిక్ష చెత్తలా మారితే సమీప ఉపగ్రహాలకు మరణశాసనం రాసినట్లే. శాటిలైట్ ముక్కలు వేగంగా భ్రమిస్తూ కక్ష్యదాటి సమీప శాటిలైట్లను ఢీకొట్టి వాటికి భారీ నష్టం చేకూరుస్తాయి. దీంతో ఇతర శాటిలైట్లు కూడా పాడయ్యే ప్రమాదముంది. ఇలా గొలుసుచర్య జరిగితే పెద్ద ఉపద్రవమే సంభవిస్తుంది. అక్కడ సమీప శాటిలైట్లన్నీ ధ్వంసమై భూమిపై సమాచార, ప్రసార వ్యవస్థలు స్తంభించిపోతాయి. భవిష్యత్తులో ఆ ఎత్తుల్లోని ఆ కక్ష్యలను కొత్త ఉపగ్రహాల కోసం వాడుకోలేని పరిస్థితి దాపురిస్తుంది. భూమి నుంచి కొంత పరిధిలోని ఎత్తుల్లో మాత్రమే శాటిలైట్లను ప్రవేశపెట్టగలం. అవి మాత్రమే మానవాళి అవసరాలకు పనికొస్తాయి. సుదూరాల్లో శాటిలైట్లను ప్రవేశపెట్టలేం. అందుబాటులో ఉన్న కక్ష్యలను అన్ని దేశాలకు అత్యంత విలువైన అంతరిక్ష వనరులుగా చెప్పొచ్చు. ఇప్పుడీ అంతరిక్ష చెత్తతో ఆ వనరులను భవిష్యత్తులో మానవుడు ఉపయోగించుకోలేని దురవస్థ రావొచ్చు.



### ఎందుకిలా జరుగుతోంది?

సౌర తుపాన్లు ఇందుకు కారణంగా భావిస్తున్నారు. శక్తివంతమైన సౌర తుపాన్ల ధాటికి శాటిలైట్ల పనితీరు దెబ్బతిని అవి నియంత్రణ కోల్పోతున్నాయి. గతంలోనూ ఇలా కొన్ని శాటిలైట్లు హఠాత్తుగా పనిచేయడం ఆగిపోవడం, కొన్ని ఢీకొనడం, ఇంకొన్ని నియంత్రణ పరిధి ఆవలికి వెళ్లిపోవడం జరిగాయి.

### లక్షలాది ముక్కలు

యూరోపియన్ స్పేస్‌ఏజెన్సీ గణాంకాల ప్రకారం 10 సెంటీమీటర్లకన్నా పెద్ద పరిమాణంలో ఉన్న ముక్కలు 40,000దాకా అంతరిక్షంలో పోగుబడ్డాయి. ఇక 1 సెంటీ మీటర్ కన్నా చిన్నసైజు ముక్కలు 13 కోట్లదాకా ఉంటాయని తెలుస్తోంది. మనిషి అంతరిక్షంలోకి పంపిన ఉపగ్రహాలు, రాకెట్ల కారణంగా అంతరిక్షంలో దాదాపు 13,000 టన్నుల మేర చెత్త పేరుకుపోయింది. ఇది 90 భారీ తిమింగలాల బరువుతో సమానం. ఇందులో 4,300 టన్నుల చెత్త కేవలం రాకెట్ నుంచి విడిపోయిన విడిభాగాల కారణంగా పోగుబడింది. తాజాగా ముక్కలైన ఇంటెల్‌శాట్ 33ఈ ఉపగ్రహం ఏకంగా 35,000 కి.మీ.ల ఎత్తులో పరిభ్రమించేది. ఇంత దూరంలో ఉన్న ముక్కలను లెక్కబెట్టడం కూడా చాలాకష్టం. ఈ ఏడాది జూన్‌లో రెసర్స్-పీ1 ఉపగ్రహం 480 కి.మీ.ల ఎత్తులో భూ దిగువ కక్ష్యలో పరిభ్రమిస్తూ హఠాత్తుగా బద్దలై 100 ముక్కలైంది. తిరిగే క్రమంలో ఇవి మరింతగా ముక్కలై చిన్నవిగా సమస్యను మరింత జటిలతరం చేస్తాయి. జూలైలో గడువు ముగిసిన రక్షణ, వాతావరణరంగ 5డీ-2ఎఫ్8 వ్యోమనౌక ముక్కలైంది. ఆగస్ట్‌లో లాంగ్‌మార్చ్6ఏ(సీజెడ్-6ఏ) రాకెట్ సైతం ఛిద్రమైంది.

### అందుబాటులోకి డీకమిషన్ ఆధునిక సాంకేతికత

చెత్త మరీ ఎక్కువగా పేరుకుపోకుండా ఏదైనా శాటిలైట్ జీవితకాలం ముగుస్తుందనిపించిన వెంటనే దానిని సురక్షితంగా భూకక్ష్యలోకి తీసుకొచ్చి మహాసముద్రాల్లో పడేసే ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. గతంలో స్కైల్యాబ్ వంటి ఘటనలతో జనం బెంబేలెత్తిపోయినా ఇప్పుడా పరిస్థితి లేదనే చెప్పాలి. గత నెలలో యురోపియన్ స్పేస్ ఏజెన్సీ క్లస్టర్-2 సల్సా శాటిలైట్‌ను ఇలాగే జాగ్రత్తగా డీకమిషన్ చేశారు. భారీ వస్తువును అంతరిక్షంలోకి పంపితే అంతమేర చెత్తను పంపినట్లు లెక్కించాలి. దశాబ్దాలపాటు సేవలందించిన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఒకవేళ కక్ష్యలో ముక్కలైతే 22 కోట్ల ముక్కలుగా మారుతుందని ఓ అంచనా. అందుకే దీనిని సురక్షితంగా లాగుడుబండి లాంటి వ్యోమనౌకతో లాక్కొచ్చి మహాసముద్రంలో పడేయాలని అమెరికా ఇప్పటికే ఒక భారీ ప్రణాళిక సిద్ధంచేసింది. ఈ బాధ్యతను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ ప్రైవేట్ అంతరిక్షసంస్థకు అప్పజెప్పింది.

### తొలగించాల్సిన బాధ్యత ఎవరది?

ఏ దేశానికి చెందిన శాటిలైట్ ముక్కలైతే వాటిని తొలగించాల్సిన బాధ్యత కూడా ఆ దేశానిదే. అంతరిక్ష వస్తువుల కారణంగా చెత్తగా మారిన కక్ష్యలను మళ్లీ అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో 1972లో అంతర్జాతీయ ఒప్పందం చేసుకున్నారు. అయితే అంతరిక్ష చెత్త పెరగడానికి కారకులయ్యారంటూ తొలిసారిగా గత ఏడాది మాత్రమే జరిమానా విధించారు. అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ ఈ జరిమానా విధించింది.

# రష్యా ఒంటరి కాదు-'బ్రిక్స్' సందేశం




ఉడుత ఊపులకు భయపడేది లేదు, ఆంక్షలు విధించినా మరొకటి చేసినా రష్యా ఒంటరి కాదు అన్నదే రష్యాలోని కజాన్ పట్టణంలో జరిగిన పదహారవ వార్షిక ' బ్రిక్స్లస్ ' శిఖరాగ్ర సభ సందేశం. ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తున్న అమెరికా, దాని అనుంగు దేశాలకు సున్నితంగా చేసిన ఒక హెచ్చరిక ఇది. అయితే నిర్దిష్టంగా సాధించిందేమిటి? అని అడిగేవారికి అరగ్లాసు నిండిన ఉదాహరణ మాత్రమే చెప్పగలం. ప్రభుత్వాల మధ్య సహకారం, వివిధ అంశాలపై ఉమ్మడి అవగాహన సాధన వంటి వాటిపై కేంద్రీకరణతో ప్రారం భమైన ఈ కూటమి ఇంకా బాల్యదశలోనే ఉంది. అమెరికా డాలరు ఆధిపత్యం నుంచి బయటపడటంతో పాటు అనేక అంశాల మీద సానుకూల వైఖరితో ముందుకు పోతున్న కారణంగానే ఈ కూటమిలో చేరేందుకు అనేక దేశాలు ముందుకొస్తున్నాయి. ముప్పు ఊహిస్తున్నవారు బుసలు కొడుతున్నారు. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహోదాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. న్యూ డెవలప్మెంట్ బ్యాంక్, బ్రిక్స్ కంటింజెంట్ రిజర్వు అరేంజ్మెంట్, బ్రిక్స్ గణాంకాల ఉమ్మడి ప్రచురణ వంటి చొరవలతో ఇటీవలి కాలంలో వివిధ అంశాలలో ధనిక దేశాల జి7 కూటమికి ఇవి సవాలు విసురుతున్నాయి. దీనర్థం, అమెరికా నాయ కత్వంలోనికి కూటమి దేశాల మాదిరి ప్రపంచంలో దేశాలు, ప్రాంతాల మధ్య తంపులు పెట్టడం, ఆక్రమిం చటం, దురాక్రమణదారు లకు మద్దతు వంటి దుర్మార్గాలకు బ్రిక్స్ లేదా బ్రిక్స్ ప్లస్ మద్దతునిస్తుందని కాదు. అభివృద్ధిలో పోటీపడతుంది. తానాషాహీ నహీ చెలేగీ అని హెచ్చరిస్తాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు చట్టవిరుద్ధమైన బెదిరింపు చర్యలు, ఆంక్షలు చెల్లవని, అవి ఐరాస లక్ష్యాలు, నిరంతర వృద్ధి, పర్యావరణ ఒప్పం దాలకు విరుద్ధమని కజాన్ ప్రకటన హెచ్చరించింది. పలుచోట్ల హింసాకాండ, సాయుధ వివాదాలు పెరగటం పట్ల ఆందోళన వెల్లడించింది. ఏ ఒక్కదేశం పేరు ఈ ప్రకటనలో ప్రస్తావించకపోటాన్ని అవకాశంగా తీసుకుని ఉక్రెయిన్ యుద్ధం మీద కూటమి ఏకాభిప్రాయానికి రాలేకపోయిందని, ఇది తమ విజయమే అని ఉక్రెయిన్ చెప్పుకుంది. అదే అయితే సైనిక చర్య జరుపుతున్న రష్యాను కూడా బ్రిక్స్ తప్పు పట్టలేదు. ఈ వివాదంలో ఈ కూటమిలోని రెండు పెద్ద దేశాలైన చైనా, భారత్లు తట స్థంగా ఉన్నాయి, ఇదే సమయంలో పశ్చిమదేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను ఈ రెండు దేశాలు గతంకంటే ఎక్కువగా కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సభ ఆక్రమిత పాలస్తీనా ప్రాంతం, దక్షిణ లెబనాన్లో నెలకొన్న పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వెల్లడిం చింది. ప్రత్యేకించి సామూహిక మారణకాండ జరుపుతున్న గాజా, పశ్చిమగట్టు ప్రాంతాలలో ఇజ్రాయిల్ చర్యలను నిలిపి వేయాలని డిమాండ్ చేసింది. ఉగ్రవాదంతో సహా ముఖ్యమైన సమస్యలన్నింటి పట్ల బ్రిక్స్ సభ తన వైఖరిని తెలిపింది. పశ్చిమదేశాలు ఏర్పాటుచేసిన సంస్థలు కలవరపడుతున్న సమయంలో బ్రిక్స్ కూటమి కొత్త ఊపిరి పోసు కుంటున్నది. రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్ శాంతిసభల పేరుతో చేసిన ప్రయత్నం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉంది తప్ప మరో అడుగు ముందుకు పడటం లేదు. తక్షణమే డాలరుకు ప్రత్నామాయంగా మరో కరెన్సీని బ్రిక్స్ ముందుకు తీసుకురాలేకపోయినా, ముందుగా తమ కరెన్సీలను పటిష్టపరచుకొనే పనిలో నిమగమైంది. అంతర్జాతీయ బ్యాంకింగ్, విత్తద్రవ్య చట్టాలు మొదలైన వాటి మీద కసరత్తు జరుపుతున్నది. వందల ఏండ్లపాటు ప్రపంచ సంపదలను కొల్లగొట్టి తెగబలిసి ఇంకా కావాలంటున్న సామ్రాజ్యవాద- ధనిక దేశాలు తమ ఆధిపత్యాన్ని అంతతేలికగా వదులుకోవు. అయితే గడ్డిపోచలు ఒకటైతే గజాన్ని కూడా బంధిస్తాయన్నట్లుగా తగిన సమయం రావాలి.

## యుద్ధ భూమిలో సమస్యలు పరిష్కారం కావు: ప్రధాని మోదీ



దిల్లీ: ఉక్రెయిన్, పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఆయా ప్రాంతాల్లో శాంతి స్థాపన దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. భారత్- జర్మనీ 7వ 'ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్' చర్చల్లో భాగంగా భారత్ పర్యటనకు వచ్చిన జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్తో దిల్లీలో భేటీ సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్- రష్యా మధ్య సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కారం దిశగా భారత్ చొరవ చూపాలని ఒలాఫ్ విజ్ఞప్తి చేశారు. " ఉక్రెయిన్, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది. యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదు" అని మోదీ పేర్కొన్నారు. మరోవైపు 20వ శతాబ్దంలో ఏర్పాటైన గ్లోబల్ ఫోరమ్లు 21 శతాబ్దపు సవాళ్లను పరిష్కరించడానికి సరిపోవని మోదీ అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రతిపాదనలతో స్కోల్జ్ కూడా ఏకీభవించారు. అంతకుముందు ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ సదస్సును ప్రారంభించిన మోదీ.. ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు ముసురుకున్నప్పటికీ భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదని, రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాల పరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా'ను ప్రధాని మోదీ స్వాగతించారు. ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## చంచల్ గూడ జైలు నుంచి జానీ మాస్టర్ విడుదల



**హైదరాబాద్, :** చంచల్ గూడ జైలు నుంచి కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ శుక్రవారం విడుదలయ్యారు. షరతులతో తెలంగాణ హైకోర్టు అక్టోబర్ 24న ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. కోర్టు ఆదేశాలను జైలు అధికారులకు అందించడంతో ఆయనను విడుదల చేశారు. మహిళా కొరియోగ్రాఫర్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే కేసులో ఆయనను నార్సింగి పోలీసులు ఈ ఏడాది సెప్టెంబర్ 19న గోవాలో అరెస్ట్ చేశారు. 36 రోజుల తర్వాత జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. జానీ మాస్టర్ వద్ద పనిచేసిన మహిళ కొరియోగ్రాఫర్ ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తొలుత రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.రాయదుర్గం పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి నార్సింగి పోలీస్ స్టేషన్ కు ఈ కేసును బదిలీ చేశారు. ఈ ఫిర్యాదు విషయం తెలుసుకున్న జానీ మాస్టర్ పోలీసులకు చిక్కలేదు. గోవాలోని ఓ హొటల్ లో ఉన్న ఆయనను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టు అనుమతితో జానీ మాస్టర్ ను నాలుగు రోజులపాటు పోలీసులు ఆయనను విచారించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ముందే తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఫిలిం ఛాంబర్ విచారిస్తోంది.

## జమ్మూకశ్మీర్లో వరుస ఉగ్రదాడులపై రాహుల్ గాంధీ స్పందన.. కేంద్రంపై ఫైర్

**న్యూఢిల్లీ,:** జమ్మూకశ్మీర్లో జరిగిన ఉగ్రదాడులపై లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రంలోని




నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు . ఎక్స్లో కాంగ్రెస్ అధినేత తన అభిప్రాయాన్ని వెల్లడించారు. జమ్మూకశ్మీర్లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో ఎన్డీఏ ప్రభుత్వ విధానాలు విఫలమయ్యాయని ఆరోపించారు. నిరంతర ఉగ్రవాద కార్యకలాపాలు, సైనికులపై దాడులు, పౌరుల హత్యల కారణంగా ఈ రాష్ట్రం ప్రమాదపు నీడలో జీవిస్తోందని పేర్కొన్నారు.

### గుల్మార్గ్ ఉగ్రదాడిపై రాహుల్ గాంధీ ట్వీట్..

జమ్మూ కాశ్మీర్లోని గుల్మార్గ్లో సైనిక వాహనంపై జరిగిన పిరికిపంద దాడిలో మన వీర జవాన్లు వీరమరణం పొందారనే వార్త చాలా బాధాకరం అని రాహుల్ గాంధీ రాశారు. "జమ్మూ కాశ్మీర్లోని గుల్మార్గ్లో ఆర్మీ వాహనంపై జరిగిన పిరికిపంద దాడిలో మన వీర జవాన్లు వీరమరణం పొందారనే వార్త చాలా బాధాకరం. ఈ దాడిలో ఇద్దరు కూలీలు కూడా ప్రాణాలు కోల్పోయారు. అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలందరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను." అని ఆయన ట్వీట్లో రాసుకొచ్చారు. జమ్మూకశ్మీర్లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ విధానాలు పూర్తిగా విఫలమయ్యాయని రాహుల్ ఆరోపించారు. వాదనలకు విరుద్ధంగా, వాస్తవికత ఏమిటంటే, ఉగ్రవాద కార్యకలాపాలు, మన సైనికులపై దాడులు, పౌరులను లక్ష్యంగా చేసుకున్న హత్యల కారణంగా రాష్ట్రం ముప్పులో ఉందని తెలిపారు. "ప్రభుత్వం తక్షణమే జవాబుదారీతనం వహించాలి. వీలైనంత త్వరగా లోయలో శాంతిని పునరుద్ధరించాలి. సైన్యం, పౌరులకు భద్రత కల్పించాలి." అని పేర్కొన్నారు.

## దయచేసి బయట ఎక్కువగా తిరగొద్దు.. ఢిల్లీలో గాలి నాణ్యత బాగా లేదు..



**న్యూఢిల్లీ,:** దేశ రాజధాని ఢిల్లీ సహా వివిధ ప్రాంతాల్లో గాలి కాలుష్యం బాగా క్షీణించింది. ఈ క్రమంలో శీతాకాలం, పండుగలు వస్తుండటంతో వివిధ రాష్ట్రాల్లోని వైద్యారోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ హెచ్చరికలను జారీ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో మార్నింగ్ వాక్, క్రీడలు లాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపింది. వాయు కాలుష్యం తీవ్రతరమై అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తోందని వెల్లడించింది. కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో క్రీడలు ఆడటం, ఉదయపు నడకకు వెళ్లడం వంటివి పరిమితం చేయాలన్నారు. అలాగే, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అలర్టుగా ఉండాలని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ వాతావరణ మార్పు- మానవులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేలా జాతీయ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచనలు జారీ చేసింది. గాలి కాలుష్య సంబంధిత వ్యాధులను ట్రాక్ చేసే నిఘా వ్యవస్థలతో భాగస్వామ్యాన్ని పెంచాలని పేర్కొనింది. అలాగే, పంట వ్యర్థాలను కాల్చడం, పండగ సమయంలో బాణాసంచా వినియోగం, వ్యక్తిగత వాహనాలపై ప్రయాణం, డీజిల్ ఆధారిత జనరేటర్లపై ఆధారపడటం లాంటివి తగ్గించాలని చెప్పుకొచ్చింది. వ్యక్తులు ప్రభుత్వ యాప్ ద్వారా గాలి నాణ్యతను పర్యవేక్షించాలి అని సూచనలు చేసింది. ఇప్పటికే శ్వాసకోశ, హృదయ సంబంధ సమస్యలతో బాధపడుతున్నవారు కాలుష్యం ఎక్కువగా ఉండే సమయాల్లో బయట తిరగడం తగ్గించాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## ఎంపీ ఉన్మాదిగా మారితే ఎలా



వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్ విషయంపై 21 మంది లోక్సభ సభ్యులతో ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సభ్యుడు, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ ఉన్మాద ప్రవర్తన దేశ ప్రజలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఒక ప్రజాప్రతినిధి మరొక ప్రజా ప్రతినిధిపై గాజు సీసా ముక్కను విసరడం తీవ్రంగా పరిగణించవలసిన విషయం. కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి, బీజేపీ ఎంపీ అబిజిత్ గంగోపాధ్యాయతో ఘర్షణకు దిగి, గాజు సీసాను పగలగొట్టి, జేపీసీ చైర్మన్ జగదాంబికా పాల్ పైకి విసరడం ఉన్మాద చర్యే! ఇలా ప్రవర్తించడం తప్పు కాదని డీఎంకే ఎంపీ ఏ రాజా, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ సిగ్గు విడిచి మాట్లాడి, వారి స్థాయిని దిగజార్చుకున్నారు. పార్లమెంట్ కమిటీలలో నిర్మాణాత్మకమైన చర్చలు జరుగుతాయి. గతంలో ఏర్పాటు చేసిన జేపీసీ సమావేశాలలో ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు ఏనాడూ చోటు చేసుకోలేదు. కమిటీ సభ్యులు ఎంతో హుందాగా, సంస్కారయుతంగా ప్రవర్తించి, భవిష్యత్తు తరాల ఎంపీలకు మార్గదర్శకంగా నిలిచారు. గతంలో సదరు ఎంపీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్పై వ్యంగ్యంతో కూడిన మిమిక్రీ చేయడం, పార్లమెంట్ సభ్యులు, ప్రజలు ఆయన ప్రవర్తనా తీరుపై విమర్శలు గుప్పించడం దేశ ప్రజలు ఇంకా మరిచిపోనేలేదు. సదరు ఎంపీ చర్యకు ప్రతిచర్యగా బీజేపీ ఎంపీలు బరితెగించి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోలేం! ఈ విషయంలో జేపీసీలోని బీజేపీ సభ్యులు సంయమనాన్ని పాటించి, పరిస్థితి విషమించకుండా సర్దుబాటు చేశారు. దేవుడి దయవల్ల ప్రాణాపాయం నుండి తాను బయటపడినట్లు జేపీసీ చైర్మన్ జగదాంబికా పాల్ మీడియా ముందు ప్రకటించడం బట్టి చూస్తే కమిటీ సమావేశంలో పరిస్థితి ఎంత ఉద్రిక్తంగా మారిందో స్పష్టం అవుతుంది.

### లౌకికత్వమంటే హిందుత్వ వ్యతిరేకతేనా?

వాస్తవంగా బీజేపీ మనుగడను లౌకికవాద ముసుగు వేసుకున్న రాజకీయ పార్టీలన్నీ ఒప్పుకోవు. ఇందుకు కారణం లేకపోలేదు. హిందుత్వ విషయాలను దేశ ప్రజల ముందు ఉంచి, బీజేపీ అధికారాన్ని హస్తగతం చేసుకున్నది. ఈ దేశంలో హిందుత్వం మనుగడను, హిందుత్వ ఆలోచనలను ముస్లింలు, క్రైస్తవులు తీవ్రంగా వ్యతిరేకిస్తారు. విగ్రహారాధకులైన హిందువుల గురించి వారి మత గ్రంథాలలో చొప్పించిన అసంగత విషయాలే ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు! హిందుత్వ సంస్థలను, హిందుత్వ పార్టీని, హిందువుల ఆచార సాంప్రదాయాలను తూలనాడితే ముస్లింలు, క్రైస్తవులు తమ వైపు ఉంటారని లౌకికవాద పార్టీల నాయకులు తలపోస్తారు. ముస్లింల, క్రైస్తవుల ఓట్లు గుండుగుత్తగా తమకే పడతాయని అన్ని లౌకిక వాద పార్టీల నాయకులు ఆశతో ఉంటారు.

### సాటి ఎంపీపై ఇంత ద్వేషమెందుకు...!

ఈ దేశంలో ముస్లింలకు హజ్ యాత్రకు సబ్సిడీలు ఇవ్వడం, రంజాన్ మాసంలో ముస్లిం మత చిహ్నాలు ధరించి, ఇఫ్తార్ విందులు ఇవ్వడం లౌకికవాద ముసుగు వేసుకున్న హిందూ రాజకీయ నాయకులకు ఇది ఒక విన్యాసంగా మారింది. గ్రామాలకు గ్రామాలు క్రైస్తవీకరించబడుతున్నా, రాజ్యాంగ నియమాలకు భంగం వాటిల్లుతున్నా వీరు నోరు మెదపకపవడానికి కారణం ఇదే! కులాల వారీగా చీలిపోయిన హిందువులను సంఘటితపరిచి, హిందూ ఓటు బ్యాంకును నిర్మించుకున్న బీజేపీని ద్వేషించకుండా, దూషించకుండా ఈ లౌకికవాద పార్టీల నాయకులు ఉండలేరు. జగదాంబికా పాల్పై జరిపిన దాడి ఈ కోవలోనిదే. సాటి పార్లమెంట్ సభ్యుడిపై దాడి మామూలు విషయం కానే కాదు. కసి, పగ, ద్వేషం ఈ విషయంలో స్పష్టంగా కనబడుతుంది.


### బీజేపీది సంపూర్ణ వైఫల్యం

ఇక వక్ఫ్ బోర్డు కార్యకలాపాలపై రాజ్యాంగబద్ధమైన చట్టాన్ని రూపొందించడానికి బీజేపీ వ్యతిరేక పార్టీల నాయకులు అంగీకరించరు గాక అంగీకరించరు. ఈ విషయంలో ముస్లిం సమాజం రెచ్చిపోయేటట్లు, హింసాత్మక చర్యలకు పూనుకునేటట్లు, రోడ్ల మీది కొచ్చి, శాంతిభద్రతలకు భంగం కలిగేలా తయారు చేయడానికి రాజకీయ పార్టీల నాయకులు సదా సిద్ధమైనారు. ముస్లింల ఓట్లను గుండుగుత్తగా కైవసం చేసుకోవడం ఈ రాజకీయ పార్టీల నాయకులకు అవసరం. ముస్లింల ఓట్ల కోసమే పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ, ముస్లిం సమాజాన్ని రోడ్ల మీదికి తోలారు. వాస్తవంగా పౌరసత్వ సవరణ చట్టం ఈ దేశ ముస్లింలకు వ్యతిరేకం కాదు. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్లలో ఇబ్బందులు ఎదుర్కొని, భారతదేశానికి వలస వచ్చిన ముస్లిమేతర పౌరులకు పౌరసత్వాన్ని ఇవ్వడానికి నిర్దేశించిన చట్టమది. ఈ చట్టం స్వరూప, స్వభావాలను దేశంలోని సామాన్య ప్రజలకు వివరించడంలో హిందుత్వ వాదులు, బీజేపీ వ్యూహకర్తలు, బీజేపీ నాయకులు పూర్తిగా విఫలమయ్యారు. ఈ విషయంలో ముస్లిములను రెచ్చగొట్టడంలో హిందూ వ్యతిరేక రాజకీయ పార్టీల నాయకులు సఫలమయ్యారు.

### వక్ఫ్ బోర్డుపై సక్రమ చర్యలకూ నో..

ఇక చివరగా వక్ఫ్ బోర్డు నిర్వహణ పారదర్శకంగా, జవాబుదారిగా, ఈ బోర్డు ఆస్తులను అక్రమార్జన చేసిన వారిని శిక్షించడంలో ప్రభుత్వం తీసుకునే చర్యలకు చాలామంది ముస్లిం ప్రతినిధులు అనుకూలంగా ఉన్నారు. బోర్డు ఆస్తులను డిజిటలైజ్ చేయడం, బోర్డులో షియా మతస్తులకు స్థానం కల్పించడం, ఆస్తులు ఎలా సంక్రమించాయి అనే విషయం పైన లీగల్ నిర్ణయాలు తీసుకోవడం వంటి విషయాలపై బీజేపీ ప్రభుత్వం పైన ముస్లిం సమాజ ప్రతినిధులు కారాలు మీరాలు నూరుతున్నారు. ఇలాంటి పరిస్థితిని లౌకికవాద హిందూ రాజకీయ పార్టీల నాయకులు బాగా సొమ్ము చేసుకుంటారనేది అక్షర సత్యం.

## ఈ-వ్యర్థాలతో ఎన్నో అనర్థాలు..



పట్టణ కేంద్రాలు ఆర్థిక వృద్ధి, పట్టణీకరణను ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరిగింది. అంటే ఈ-వ్యర్థాల ఉత్పత్తి కూడా పెరిగింది. ఇది దేశంలోని సాంకేతిక అభివృద్ధి, ఉత్పత్తుల పట్ల అధిక ఆకర్షణ, మానవ అవసరాలు మారుతున్నట్లు సూచిస్తుంది. డిజిటల్ ఇండియా వంటి ప్రభుత్వ కార్యక్రమాలు కూడా డిజిటల్ పరికరాలు, వాటి సేవల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఎక్కువ మందికి లాభదాయకంగా ఉండడం, పౌరులు స్మార్ట్ఫోన్లు కంప్యూటర్లను కొనుగోలు చేయడం, వినియోగించడంతో ఈ-వ్యర్థాల ఉత్పత్తి పెరగడానికి దారితీసింది.

వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్ పరికరాల విస్తరణకు దారితీసింది. దీని ఫలితంగా ప్రమాదకర ఈ-వ్యర్థాలు పెరగడం, అవి పర్యావరణం ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రతికూలమైన ప్రభావాలను చూపుతున్నాయి. భారతదేశం ప్రపంచ దేశాలలోనే ఈ-వ్యర్థాలను అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశాల జాబితాలో చేరింది. గ్లోబల్ ఈ వేస్ట్ మానిటర్ 2020 ప్రకారం, భారతదేశం 2019 సంవత్సరంలో సుమారు 3.2 మిలియన్ మెట్రిక్ టన్నుల ఈ - వ్యర్థాలను ఉత్పత్తి చేసి ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచింది. దక్షిణ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం, దాని అభివృద్ధి చెందుతున్న సమాచార, సాంకేతిక రంగం. పట్టణీకరణ కారణంగా ఈ - వ్యర్థాల పెరుగుదల రోజురోజుకి పెరుగుతుంది.

### ఇది పెరగడానికి కారణం..

తెలంగాణ రాజధాని హైదరాబాద్తో సహా దేశంలోని అన్ని

### సుస్థిర భవిష్యత్ కోసం..

భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణలో ఈ - వ్యర్థాల సంక్షోభం అనేక సవాళ్లను కలిగి ఉంది. దీనికి తక్షణ చర్యలు అవసరం. గణాంకాల ప్రకారం తెలంగాణలో 2020 సంవత్సరంలో 2.2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఈ వేస్ట్ ఉత్పత్తి జరిగింది. ఇటీవల అధ్యయనాల ప్రకారం తెలంగాణలో ఈ వ్యర్థాలు ఉన్న ప్రాంతాల్లో లెడ్ స్థాయిలు ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితులను మించి ఉన్నాయి. ఈ - వ్యర్థాలు నిర్వహణ నియమాలు 2016 ఉనికిలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అధికారిక రీసైక్లింగ్ కార్యకలాపాలు ఐదు శాతం కంటే తక్కువ ఉన్నందున వాటి అమలు సవాలుగా మిగిలిపోయింది. ఈ ముఖ్యమైన సమస్యను ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించాలి. ప్రజలలో అవగాహన కలిగించడం, సుస్థిర విధానాలతో సమాజాన్ని ఉత్తేజ పరచడం, ప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు రీసైక్లింగ్తో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం వంటి కార్యకలాపాలు ఈ - వ్యర్థాల యాజమాన్యానికి మార్గాన్ని సుగమం చేస్తాయి. తెలంగాణా టెక్నాలజీ హబ్గా అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణను పరిగణలోనికి తీసుకుని సుస్థిరమైన ఈ - వ్యర్థాల నిర్వహణ పద్ధతులకు ప్రాధాన్యతనివ్వాలి. అంతిమ లక్ష్యం కేవలం ఈ వ్యర్థాలను నిర్వహించడం నియంత్రించడం మాత్రమే కాదు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను పునర్వినియోగపరచడం, రీసైకిల్ చేయడం. ఇది మాత్రమే రాబోయే తరాలకు సుస్థిర భవిష్యత్తును నిర్మిస్తుంది.

### వినియోగదారీ సంస్కృతి..

వ్యాపార ప్రకటనలు, సోషల్ మీడియా ద్వారా నడిచే వినియోగదారుల సంస్కృతి ఎలక్ట్రానిక్ పరికరాలను తరచుగా కొనుగోలు చేయడం, విస్మరించడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఈ - వ్యర్థాలు పేరుకు పోవడానికి గణనీయంగా దోహదపడుతుంది. తెలంగాణ రాష్ట్రం టెక్నాలజీ హబ్గా, ఈ - వ్యర్థాలు ఉత్పత్తికి కేంద్ర బిందువుగా మారింది. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిక ప్రకారం 2020 సంవత్సరంలో రాష్ట్రం 2.2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఈ - వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. పెరుగుతున్న పట్టణీకరణ, సాంకేతిక అభివృద్ధి కారణంగా ప్రతి ఏటా దాదాపు 10 నుండి 15% వరకు పెరుగుతుందని అంచనా. హైదరాబాద్ నగరంలో అనేక సాంకేతిక సంస్థలు, జనాభా ఉన్న కారణంగా ఈ-వ్యర్థాల ఉత్పత్తి దాదాపు 60 శాతం హైదరాబాదులోనే ఉంది. అంతేకాకుండా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం తెలంగాణలో 90 శాతం ఈ-వ్యర్థాలు అనధికారిక రంగం ద్వారా ప్రాసెస్ చేయబడుతుందని అంచనా వేయబడింది. దీనికి సరైన భద్రతా చర్యలు, రీసైక్లింగ్ పద్ధతులు లేవు. ఇలాంటి చర్యల వల్ల అనారోగ్య, పర్యావరణ సమస్యలు ఎదురవుతున్నాయి.